Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor: S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, TUESDAY, 1-9-42 * No. 145

315438

భారతస్వాతంత్ర్యప్రకటన-జాతీయప్రభుత్వస్థాపన

హిందూమహాసభ కార్యసంఘ నిర్ణయము

బ్రిటను రాయబారములప్రారంభించవలెను

నాయకు లందరను విడుదల జేయవలెను

ఈ కోర్కెలను నిరాకరించిన తమ విధానమును మార్చుకొను సంకల్పం

ఢిల్లీ, ఆగస్టు 31:—

ఢిల్లీలో సమావేశమైన హిందూ మహాసభా కార్యవర్గమువారు ఆమోదించిన తీర్మానం ప్రకటింపబడినది.

ఈ తీర్మానంలో భారతదేశ స్వాతంత్ర్యప్రకటన వెంటనే జరుగవలయు ననియు జాతీయప్రభుత్వ మేర్పడవలెననియు, నిర్బంధింపబడిన నాయకులను విడుదల చేయవలెననియు కోరబడెను.

ఈ కోర్కెలను బ్రిటను దొరతనమువా రంగీకరించకపోతే హిందూమహాసభవారిప్పు డవలంబిస్తున్న పద్ధతిని మార్చుకొనక తప్పదు. భారతజాతి ఆత్మగౌరవముగలది గనుక ఇటువైపైన యిండియాను పరాధీనస్థితిలో వుంచుట కెంతమాత్రమును వీలులేదన్న విషయమును మిత్రమండలి దేశాలవారున్న బ్రిటనుదేశమువారున్ను స్పష్టముగా తెలుసుకొనగలుగుటకు తగిన మరియొక పద్ధతిని హిందూమహాసభవా రవలంబించుట కూడా తప్పనిసరిగా యేర్పడుతుందని తీర్మానంలో సూచింపబడెను.

తీర్మానపు పూర్తిపాఠము

"ఇప్పుడు యిండియాను వశపరుచుకొనుటకు శత్రువులు సిద్ధముగా వున్నందున దేశమునకు గొప్ప విపత్కాలము సంప్రాప్తమయినది. శత్రువులను వోడించి తరిమివేయుటకు దేశములోగల అపరిమితమైన ప్రజాశక్తినంతను వెంటనే సిద్ధపరచవలెను అసంఖ్యాకమైన సహజవస్తు సంపదనుకూడా చేకూర్చవలెను. ఇండియాలో జాతీయ ప్రభుత్వము యేర్పడితేగాని యిది యెన్నటికిన్నీ కొనసాగదు. బర్మా మలయా దేశములలో కలిగిన అనుభవము వల్లను కొన్ని యేళ్లనుంచి యిండియాలో యిప్పటి రాజ్యాంగవిధానమును కొనసాగిస్తున్న రీతి వల్లను యిప్పుడు దేశములో జరుగుతున్న ప్రభుత్వ విధానము పూర్తిగా మారవలెనని కోరుటకు బలవత్తరములైన కారణములు కలిగాయి. ప్రపంచములో అన్నిదేశాలలోను స్వాతంత్ర్యమున్ను ప్రజాప్రభుత్వ విధానమున్నూ సుస్థిరముగా వుండేలాగు చేయుటకు శత్రువులతో పోరాడి వారిని వోడించుటకు ఇండియాలో యిప్పుడున్న దొరతనమువారు యిప్పటికిన్నీ ఇండియాలోని కోట్లకొలది ప్రజల సహాయమును పూర్తిగా వుపయోగించుకొనగలిగియుండలేదు. ఇండియాలోవున్న వస్తుసంపదనుకూడా అత్యధికమైన ప్రయోజనం కలిగేలాగు దొరతనమువా రుపయోగించుకొన జాలకపోతున్నారు.

ప్రజలవైఖరి

ఈ రెండు కార్యములున్ను కొనసాగుచున్న శత్రువులవల్ల కలుగనున్న వుపద్రవమును పూర్తిగా నిర్మూలించుటకున్ను దేశరక్షణనిమిత్తము శత్రువులతో పోరాడవలసిన సైన్యమునకు దేశీయులందరున్ను మనఃపూర్వకముగా సహాయముచేయుట ముఖ్యావసరము. విదేశములనుంచి సేనలను యిండియాకు తీసుకొని వచ్చుటవల్లను యిప్పుడున్న ప్రభుత్వమే యిటువైపైన కూడా అధికారము నందున్న యడలను యీ పనులు యెన్నటికిన్ని కొనసాగవు. భారతదేశీయుల కిప్పుడున్న దొరతనంమీద విశ్వాసము లేదు. ప్రజలు మనఃపూర్వకముగా యీ ప్రభుత్వముపట్ల అభిమానమును కలిగియుండుటలేదు. ఇప్పుడు యితర దేశములోని యుద్ధపరిస్థితులు మిక్కిలి అపాయకరముగా వున్నాయి. అందువల్ల వెంటనే యిండియాకు గొప్ప వుపద్రవము కలిగేలాగు కనబడుతున్నది. మరికవంక జపానుసేనలు యిండియాలో ప్రవేశించుటకు సిద్ధముగా వున్నాయి. మిత్రమండలిదేశాలవారు ప్రకటించిన యుద్ధఆశయములవల్ల యిండియాకు వెంటనే స్వాతంత్ర్యము లభించవలెనన్న దృఢసంకల్పము ప్రజలందరిలోను యిప్పుడత్యధికముగా కలిగింది.

భారత స్వాతంత్ర్య ప్రకటన

గనక బ్రిటను దొరతనమువారు వెంటనే యిండియా స్వతంత్రదేశమని ప్రకటించవలెను.

జాతీయ ప్రభుత్వం

ఇండియాలో జాతీయప్రభుత్వము నేర్పరచవలెను. ప్రభుత్వాధికారముల నన్నిటిని జాతీయప్రభుత్వమునకు వశపరచవలెను.

యుద్ధము ముగిసేవరకు తాత్కాలికముగా దేశరక్షణ నిమిత్తము జరుగవలసిన సర్దుబాటులను చేసుకొనవచ్చును. ఇందునిమిత్తము యీసభవా రీదిగువను వివరించబడిన పరతులను బ్రిటను దొరతనమువారిని కోరుతున్నారు.

1. ఇండియా స్వతంత్రదేశమని వెంటనే నీవారు ప్రకటించవలెను.

2. ఇప్పుడు యిండియాలో ఏర్పడిన అవష్టంభనమువల్ల యుద్ధకార్యములకు నిరోధకలుగుతూవున్నది. దీనివల్ల ఇండియా బ్రిటను దేశములకు విరోధము లింకా చాలా అధికమవుతాయి గనుక వెంటనే దీనిని తొలగించవలెను. ఇందునిమిత్తము మీరువెంటనే యిండియాలో ప్రధానములైన రాజకీయ పక్షముల నాయకులతో రాయబారములను జరుపవలెను.

3. వెంటనే యిండియాలో జాతీయప్రభుత్వము నేర్పరచవలెను. ప్రభుత్వాధికారముల నన్నిటిని జాతీయ ప్రభుత్వమునకు వశపరచవలెను.

4 దేశములో ప్రధానములైన అన్ని రాజకీయపక్షముల ప్రతినిధులున్నూ జాతీయ ప్రభుత్వములో వుండవలెను. ఇది మిశ్రమముగానే వుండవలెను.

5. అన్ని రాష్ట్రములలోనుకూడా ఇటువంటి మిశ్రమ జాతీయప్రభుత్వములే యేర్పడవలెను.

భవిష్య రాజ్యాంగనిర్మాణము

6. యుద్ధము ముగిసినతరువాత దేశమునకు తగిన రాజ్యాంగవిధానమును సిద్ధపరచుటకు భారతజాతీయ ప్రభుత్వమువా రొక ప్రజాప్రతినిధి సంఘము నేర్పరచవలెను. ఈ సంఘమువారు ప్రజాప్రభుత్వ సిద్ధాంతములపైన ఆధారపడిన రాజ్యాంగ విధానమును సిద్ధపరచవలెను. ఈ సంఘమువారు రాజ్యాంగవిధానములో అల్పసంఖ్యాక సంఘములకు రక్షణల నేర్పరచవలెను. ఆ రక్షణలు సంతృప్తికరముగా లేవని యే అల్పసంఖ్యాక సంఘమువారైనా తలచినయెడల వక స్వతంత్ర మధ్యవర్తి సంఘమువారు ఆవిషయమును గురించి విచారణచేసి తీర్పు చెప్పవలెను. ఆతీర్పుకు అన్ని పక్షములవారున్నుకూడా బద్ధులు కావలెను.

7. ప్రజాప్రభుత్వ సిద్ధాంతమును రూపురూప గోరుతున్న దేశాలవారితో పొందుటకు మేము సిద్ధమేనని భారతజాతీయ ప్రభుత్వమువారు ప్రకటించవలెను. జాతీయ ప్రభుత్వమువారు మిత్రమండలిదేశాలవారితో లాంఛనముగా యేకీభవించి శత్రువులతో పోరాడవలెను. భారతదేశ ప్రతినిధులతో కూడిన మిత్రమండలి యుద్ధసంఘములవారు యుద్ధవిధానమును సిద్ధపరచవలెను. జాతీయ ప్రభుత్వమువారుకూడా దీనికి అనుసరిస్తూ వుండవలెను. యుద్ధసంఘంలోని యిండియా ప్రతినిధులను జాతీయ ప్రభుత్వము వారే ఎన్నుకొనవలెను ఇండియా ప్రధానసేనానియే యిటువైపైనికూడా యుద్ధవిధాన కార్యక్రమమును నిర్ణయించి యుద్ధమును కొనసాగిస్తూవుండవలెను.

జాతీయ ప్రభుత్వమువారు దేశరక్షణ నిమిత్తము జాతీయసైన్యమును సిద్ధపరచవలెను. వీరిందుకు అవసరమైన సాంగ్రామిక పారిశ్రామిక పద్ధతులు ననుసరిస్తూ వుండవలెను.

యుద్ధకాలంలో పార్టీలవైఖరి

యుద్ధము ముగిసేవరకున్ను యిండియాలో యేపార్టీవారున్ను ప్రజల యేకీభావమునకు భంగము కలిగించుటకున్ను, జాతీయ ప్రభుత్వ మేర్పడుటకున్ను నిరోధకములైన సమస్యలను తలపెట్టగూడదు. జాతీయప్రభుత్వ మేర్పడుటకు నిరోధకమైన పద్ధతిని యేపార్టీవారైనా అవలంబించిన యెడలను వారు జాతీయప్రభుత్వములో చేరుటకు నిరాకరించినయెడలను అట్టిపార్టీలు లేకుండగనే జాతీయప్రభుత్వము నేర్పరచవలెనని దొరతనమువారు తక్కినపార్టీలవారిని కోరవలెను.

ముస్లింలీగునకు ప్రభుత్వాధికారం వశపరచుట

భారతదేశ ప్రభుత్వాధికారమును పూర్తిగా వెంటనే ముస్లింలీగుకు వశపరచవలెననికొందరు దొరతనమువారిని కోరారు. ముస్లిములీగువారి దృక్పథము జాతీయదృక్పథమునకు పూర్తిగా ప్రతికూలమన్న విషయము అందరికిన్ని బాగా తెలిసివున్నది. గనుక ముస్లింలీగువారు వెంటనే ప్రభుత్వము నేర్పరచినయెడల హిందువులా ప్రభుత్వము నామోదించరని యీ సభవారు మిక్కిలి స్పష్టముగా తెలియజేస్తున్నారు. దీనివల్ల జాతీయతకు గొప్పహాని కలుగుతుంది. దేశములో సక్రమమైన అభివృద్ధి కలుగదు.

ముస్లింలీగు వైఖరి

ముస్లింలు జాతీయులకు ప్రతికూలమైన దృక్పథమును కలిగియుండుటమిక్కిలి అనుచితము. వీరి ప్రతికన్నీ హిందువులకున్ను ముస్లిములకున్ను విరోధములున్ను ద్వేషములున్ను చాలా అధికమగుటకు తగిన పద్ధతినే అవలంబిస్తున్నందుకు యీసభవారు చాలా విచారిస్తున్నారు. దీనివల్ల యిండియాలో విదేశీయుల పరిపాలనము వెంటనే తొలగకుండుటకుకూడా వీరు వారికి సహాయముచేసినవా రవుతున్నారు.

బ్రిటను వైఖరి

బ్రిటనుదొరతనమువా రిప్పు డవలంబిస్తున్న దృక్పథమువల్ల వారు జాతీయతకున్ను హిందువులకున్ను ప్రతికూలముగావున్నవారితో అధికమైన ప్రోత్సాహమును కలుగజేస్తున్నారు. ప్రజాప్రతినిధులకు ప్రభుత్వాధికారమును వశపరుచుటకు వారంగీకరించుటలేదు. ప్రభుత్వాధికారమును భారతజాతీయప్రభుత్వమునకు వశపరచవలెనని బ్రిటనుదొరతనమువారు నిష్కపటముగా నిశ్చయించినయెడల జాతీయ ప్రభుత్వమున కిప్పుడు ప్రతికూలముగా వున్న వర్గములన్నీ వెంటనే నిర్వీర్యములైపోతాయి ప్రధాన రాజకీయ పక్షముల నాయకులందరున్ను కలిసి యుద్ధములో శత్రువులను వోడించుటకు సర్వశక్తులను వినియోగిస్తారు.

రాజ్యాంగనిర్మాణవివరాలు

ఇండియాకు స్వాతంత్ర్యము లభించగానే వెంటనే ఫెడరలు గవర్నమెంటు యేర్పడవలెను. దానిలో చేరే అన్ని ఖండములకు అత్యధికమైన స్వపరిపాలనాధికారముండవలెను. ప్రజలలో నీతికిన్నీ పక్షమత్యముసకున్ను భంగముకలుగకుండాచేయుటకు అనివార్యములైన అధికారములన్నీ ఫెడరలుగవర్నమెంటుకే వుండవలెను గాని దానిలో చేరే రాష్ట్రప్రభుత్వముల కుండగూడదు.

బలప్రయోగముచే అశాంతి అణగదు

దేశములోవున్న హిందువుల కందరికిన్ని హిందూమహాసభ పక్షమే ప్రతినిధిగావున్నది. బ్రిటనుదొరతనమువారి ప్రతినిధిగా ఇండియాకు వచ్చిన సర్ స్టాఫర్డ్ క్రిప్స్‌గారు భారతజాతీయులకు ప్రబల శత్రువులైన వర్గములకు పూర్తిగా లొంగిపోవుట మహానర్థకమైనప్పటికిన్ని మాపక్షమువారు ప్రారంభమునుండియూ సహకారపద్ధతి నే అవలంబిస్తున్నారు:

ప్రజలలో కలిగిన అసంతృప్తివల్ల ఇప్పుడు దేశములో జరుగుతున్న దౌర్జన్యకరములైన అకృత్యములు దొరతనమువారు పశుబలమును ప్రయోగించుటవల్ల తాత్కాలికముగా అడిగిపోతాయని అనుకొన్నప్పటికిన్ని ప్రజలలో కలిగిన అసంతృప్తి వీటివల్ల యింతమాత్రము తొలగిపోదు. దొరతనమువారిపై నికన్నటికిన్ని సద్భావము కలగదు.

(3-వ పేజీ చూడుడు)

సందర్భశూన్యమైన ప్రసంగం

సర్ నూన్‌గారికి జగదీశ్‌ప్రసాదుగారి ప్రత్యుత్తరము

ముస్లింలీగువారు తమ కోరికల తగ్గించుకొనవలెనను సూచన

మురదాబాదు, ఆగస్టు 31:—

రాజప్రతినిధి కార్యవర్గ సభలో నిదివరకు సభ్యుడుగా నుండిన కున్వర్ సర్ జగదీశ్ ప్రసాదుగారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

మహమ్మదీయ విద్యార్థులసభలో నుపన్యసించుచు, డిఫెన్సు శాఖ సభ్యుడైన గౌ॥ సర్ ఫిరోజ్ ఖాన్ నూను గారు ఈ క్రింది విషయములు తెలిపియుండిరి.

1. దహనములతోను, హత్యలతోను కాంగ్రెస్‌పార్టీవారిచేతులు రక్తసిక్తమైయున్నవి. ఇట్టి కాంగ్రెస్‌పార్టీకిని బ్రిటిషు ప్రభుత్వంవారికిని రాజీకుదిరి శాంతి యేర్పడజాలదు.

2 కాంగ్రెసువారికిని, లీగువారికిని రాజీ జరుగవలెను. ఇట్టిరాజీ జరుగనిచో దేశంలో స్వాతంత్ర్యముగాని, శాంతిగాని యేర్పడజాలదు.

3. కొందరి అభిప్రాయము ప్రకారము ప్రస్తుత అల్లరులు క్రిప్సు రాయబారము మూలకముగా కలిగినవి.

4. బ్రిటిషు ఇండియాను 5 స్వతంత్ర డొమినియనులుగా విభజించి, దేశరక్షణ, కస్టమ్సు, విదేశాంగవ్యవహారములు, నాణెములు చెలామణి మున్నగు సాఖాలను ఒక కేంద్ర సంస్థకింద నుంచవలెను. విడిపోవుటకు ఈ డొమినియనులకు అధికారముండును.

అసందర్భపు మాటలు

తాను చెప్పిన మొదటివిషయమునకును రెండవ విషయమునకును పొంతన లేదని ఆ ఉద్రేకములో డిఫెన్సుశాఖ సభ్యుడు మరచిపోయెను. హత్యలతోను, ఎమానములతోను కాంగ్రెసువారిచేతులు రక్తసిక్తమైయున్నవిగదా! ఇట్టివారితో బ్రిటిష్‌వారు రాజీపడవలులేదని చెప్పుచో ముస్లిమ్ లీగుకును కాంగ్రెసుకును రాజీకుదురవలెనని యెట్లు? ఇట్టి నేరములు చేయు సంస్థతో రాజీపడి అపకీర్తిపాలు కావలెనని ముస్లిమ్ లీగు నెట్లు కోరవచ్చును? సర్ ఫిరోజ్ గారి వాదవైఖరి సరియైనదనుచో బ్రిటిషు ప్రభుత్వమువారివలె ముస్లిమ్‌లీగువారు గూడ కాంగ్రెసు సహకరించుటకు తీవ్రనిర్బంధములు గైకొనవలసియుండును. బ్రిటిష్ ప్రభుత్వమువారు రాయబారములు జరుపరాదని చెప్పి, లీగు రాయబారములు చేయవలెనని కోరుటసంగతము కదా!

లీగుకోర్కెలు తగ్గించుకొనవలెను

లీగుకును కాంగ్రెసుకును రాజీ అవకాశము లేనిచో యితర పార్టీలకును లీగుకును రాజీ కలుగు అవకాశము కలదా? లీగువారు తమ కోర్కెలను తగ్గించుకొననిచో ఇట్టి రాజీ జరుగజాలదు. కాంగ్రెసువారు చేరనిపక్షమందు కేంద్ర రాష్ట్రీయ ప్రభుత్వములలో తమకు ఆధిక్యత యుండవలెననియు, ఇండియాను విభజింపవలెననియు లీగువారు కోరుచున్న కోర్కెలకు హిందువులు, సిక్కులు యెన్నటికి నంగీకరింపరు. ఇట్టి స్థితిలో డిఫెన్సు శాఖా సభ్యుని వైఖరి యెట్టిదిగా నుండునో! మహమ్మదీయులకు ప్రాతినిధ్యం వహింపగలవారు లీగులోమాత్రమే యున్నారనువాదము నంగీకరించుచో సర్ ఫిరోజ్ ఖాన్ ఇండియాప్రభుత్వములో నుండియుండడు. తక్కిన సాఖాలను గూడ భారతీయులు పరిపాలింపగలరనియు, వానిని వెంటనే భారతీయులపరము చేయవలెననియు వెంటనే బహిరంగముగా ప్రకటింప సర్ ఫిరోజ్ ఖాన్‌గారు సిద్ధముగా నున్నారా?

గవర్నరుల పరిపాలన తొలగవలెను

మూడు సంవత్సరములక్రిందట రాజ్యాంగ విధానము రద్దయిన రాష్ట్రములలో హెచ్చుగా యిప్పుడు అల్లరులు జరిగినవి. ఆ రాష్ట్రములలో ప్రజాభిప్రాయము ప్రకటించుటకు వీలులేకపోయెను. ప్రజలలో అసంతృప్తి వ్యాపించియుండెను. మహమ్మదీయులు హెచ్చుగానున్న రాష్ట్రములగుట చేత పంజాబు, బెంగాలులలో అల్లరులు జరుగకుండెనని చెప్పుటకుగూడ వీలులేదు. ఈఅల్లరులు జరుగుటకు రాష్ట్రములయందలి ప్రభుత్వస్వరూపమే చాలవరకు కారణము. "రాజప్రతినిధి కార్యవర్గమును రెండుసార్లు విస్తరించితిమిననునల్లరులు ప్రారంభమైనవి రాష్ట్రములలో రాజ్యాంగవిధాన మున్నను ఈ అల్లరులు జరుగకుండ నుండెడివికావు" అని వాదింపవీలులేదు. ఎందుకనగా ప్రస్తుత ఇండియాఆక్టు ననుసరించి, గవర్నరుజనరల్ కౌన్సిలుకు రాష్ట్రీయ ప్రభుత్వములపై పలుకుబడి యేమియు లేదు. గవర్నరులు గవర్నరుజనరలుకు బాధ్యులుగాని, గవర్నరుజనరల్-ఇన్-కౌన్సిలుకు బాధ్యులుకారు. కనుక గవర్నరు-జనరలు కౌన్సిలులో యెంతమంది భారతీయులున్నను ప్రయోజనములేదు. రాష్ట్రములలో ప్రస్తుతస్థితియే ఆమలులో నుండవలసినచో రాష్ట్రములలో రాజ్యాంగ విధానము రద్దుగాకుండవలసినచో గవర్నరుజనరలు కౌన్సిలుకు రాష్ట్రీయ ప్రభుత్వములపై అధికారమొసంగుటవలసరము ఒక్కని పరిపాలనమునకు ఈ రాష్ట్రములను వదలరాదు. గవర్నరు జనరలు కౌన్సిలుకు రాష్ట్రములపై అధికారమొసంగుచో వాని ప్రభుత్వములో భారతీయులకు కొంత పలుకుబడియుండును.

ప్రజల అభిమానము పొందవలెను

జనసమూహములు చేసిన అల్లరులను తీవ్రముగా ఖండింపవలసి యున్నది. లా, ఆర్డరు రక్షణ అత్యావసరమే కాని ప్రజలలో సద్భావము కలుగజేయుటయు, వైషమ్యము కలుగజేయు కారణములను తొలగించుటగూడ అత్యవసరమే. ప్రజల భావములను మార్చువిధి ప్రభుత్వమునందలి భారతసభ్యులపైనున్నది. దేశరక్షణశాఖ సభ్యుడు మాట్లాడిన వాక్యమూలమువల్లనిట్టి సద్భావము ప్రజలలో నేర్పడజాలదు. ఇట్టి మాటలు అనువయించుటకు బదులు ప్రజలకు కోపము కలుగజేయును.

పాకిస్థాను స్కీము చాల అస్పష్టము

సర్ ఫిరోజ్ ఖానునూనుగారు వివరించి పాకిస్థాను స్కీము చాల అస్పష్టముగా నున్నది. ఒక

(3-వ పేజీచూడుడు)

భారత స్వాతంత్ర్యము

మిత్రమండలి రాజ్యాల మధ్యవర్తిత్వము

పార్లమెంటుసభ్యుడు డోబిగారి సూచన

(ప్రత్యేక విలేఖరి)

లండను, ఆగస్టు 31:—

మాంచెస్టరుగార్డియను పత్రికలో లేబరు పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యుడగు డోబీ గారు ఈక్రిందివిధముగా వ్రాయుచున్నాడు.

గాంధీమున్నగు కాంగ్రెస్ నాయకులను అరెస్టుచేయుట శోచనీయమని నేను తలచుచున్నాను. ప్రభుత్వంవారు పరిపాలనమునకు అరెస్టుచేసి, భారతదేశమునందలి పరిస్థితులను ఇప్పటిమాదిరిగానుంచివ్వరాదు. భారతీయులకు విశ్వాసపాత్రులగు నాయకులు కారాగారములయందుండగా భారతీయులు యిష్టపూర్తిగా యుద్ధప్రయత్నమునకు తోడ్పడుదురని మనము తలపలేము. ఎంతశీఘ్రముగా వారిని విడుదలచేసిన అంత మేలు.

ఉదారమగుపద్ధతి అవలంబింపవలెను

కాని, కాంగ్రెసు నాయకులను చెరసాలలో నుంచుటవల్ల సమస్యయెట్లు పరిష్కారము కాలేదో అట్లే కేవలము వారిని విడుదలచేయుటవల్లమాత్రము సమస్య పరిష్కారముకాదు. ఉపజ్ఞతోను, ఉదారభావముతోను కూడుకొనియున్న కార్యవిధానమును మనము భారతదేశముయెడల నవలంబింపవలసియున్నది. మన వాగ్దానములలో భారతీయులకు స్వనామకము పోయినదనువిషయమును మనము గ్రహింపవలెను. అటి సంటి రాష్ట్రములవారును, ఇతర మిత్రమండలివారును సమష్టిగా సంఘటితమైన ఆంగీకరింప భారతీయులు సంసిద్ధులై యున్నట్లు కనబడుచున్నది. అమెరికావారు మధ్యవర్తులుగా నుండ నిష్టపడుదురు. ఈ అవకాశమును మనము జారవిడువక మధ్యవర్తుల సంఘముగా నేర్పడవలెనని మిత్రమండలిరాజ్యములను రష్యా, చీనా, అటి సంటి రాష్ట్రములవారిని మనము కోరవలెను. ఈమధ్యవర్తుల నిర్ణయమును అంగీకరింప మన పెట్టు సిద్ధముగా నుందుమో అట్లే భారతీయులు గూడ నంగీకరింప సిద్ధముగా నుందురని నేను తలచుచున్నాను. ఈ పని సుకరమగుటకుగాను మనము కాంగ్రెసునాయకులను విడుదలచేసి, తాత్కాలిక జాతీయప్రభుత్వములోని కాంక్షించి మధ్యవర్తులు అనుకూల పరిస్థితులలో, నిస్పాక్షికమైన నిర్ణయము చేయు నవకాశము కలిగింపవలెను.

వెండెలువిల్కీ

లండను, సెప్టెంబరు 1:—

రేపు వెండెలువిల్కీగారు యూజిప్టు ముఖ్యపట్టణమైన కయిరోనగరం చేరెదరు. మధ్యప్రాచ్యములోని వివిధ ప్రాంతములను సందర్శించి రష్యాకు కూడా వెళ్లెదరు. ఈ పర్యటనంలో మొదటిమకాం కయిరో నగరం.

సీసా 1 కి 12 అణాలు.

కలకత్తా పత్రికలు

తిరిగి ప్రచురణ ప్రారంభించినవి

మూడు ఢిల్లీ పత్రికలు ప్రకటన మానివేయుట

కలకత్తా, ఆగస్టు 31:— ప్రభుత్వమువారు విధించిన తీర్తి సెలుపుటకుగాను ఆ కడపటా జాతీయపత్రికలలో కు సెలువడినవి. ము సెలవుగా పరి లువడును. తక్కిన డును.

కలకత్తా పత్రికా యజకులు గావించి యుండిన చి యివి వెలువడినవి

ఇతరు పత్రికలు మరల ంభింపబడినవి

నాగపూరు, ఆగస్టు 31:— ఉల్లంఘించుట ఆగిపోయిన తికలు హితవాదా, పోరనుు వెలువడినవి. హితవాదత్రికారము వారుపత్రిక, హిందీ దిన త్రిక రేపు ఉదయము వెలు తికాయజమాని డిటెన్షను.

కలు ఆపుచేయబడెను

న్యూఢిల్లీ, ఆగస్టు 31:— ప్రభుత్వమువారు విధించిన అనుమతి వెలుపుటకుగాను అర్జున్ (హిందీ) విశ్వాంధీ) పత్రికలను రేపటినుండియు కు సదరు పత్రికాయజమానులు తి.

మోతీపత్రిక ఆపుదల

అమోతీ, ఆగస్టు, 29:— పలుకుబడికల మరాటీ దైనందిన ఉదయ ఆగిపోయినది.

రైనిషేధము తొలగింపబడెను

బొంబాయి, ఆగస్టు 31:— హుబ్లీవారపత్రికయగు కర్మవీర్ పై నిషేధము తొలగించుటకు బొంబాయి ప్రభుత్వమువారు నిర్ణయించినట్లు తెలియుచున్నది. (ఆ. ప్రె.)

ప్రతాపపత్రిక ధరావతు జప్తు

హైకోర్టులో అపీలువైతీర్పు

లాహోరు, ఆగస్టు 31:—

గవర్నరుజనరల్ కార్యవర్గ సభా కార్యక్రమము విషయమై రెండువార్తలను ప్రచురించినందుకుగాను లాహోరు ఉర్దూ దినపత్రికయగు ప్రతాప్ ధరావతును జప్తు చేయుటకు పంజాబు ప్రభుత్వమువారు ఉత్తరువు గావించియుండిరి. సంపాదకుడు చెల్లించిన 2 వేల రూపాయల ధరావతును, కిపరు చెల్లించిన 500 రూపాయలను జప్తు చేయవలెనని ప్రభుత్వమువారు ఉత్తరువు చేసిరి. జప్తుచేయుటకు ప్రభుత్వమువారు గావించిన వుత్తరువు నాపియుంచవలెనని పత్రికవారు హైకోర్టులో దరఖాస్తుపెట్టగా ఫుల్ బెంచివారు నేడు దరఖాస్తు నంగీకరించిరి.

ఈ ధరావతు మొత్తమును హైకోర్టువారి వద్దకుంచవలెననియు, దరఖాస్తును కొట్టివేసినను, ఈ మధ్య పత్రికవారు నిషిద్ధ వార్తలు ప్రచురించినను ఈ మొత్తము ప్రభుత్వమునకు సంక్రమించునని యు, లేక పత్రికల అపీలు వెళ్లగా ధరావతు మొత్తము దరఖాస్తుదారులకు సంక్రమించుననియు కోర్టువారు తెలిపిరి

ఈ అపీలు హియరింగు ఎండుకాలపు సెలవుల యనంతరము జరుగును. (అ. ప్రె)

శ్రీ కె. శ్రీనివాసన్‌గారు

న్యూఢిల్లీ, ఆగస్టు 31:—

అ. భా. పత్రికాసంపాదకుల సభాధ్యక్షుడు శ్రీ కె. శ్రీనివాసన్‌గారు నేటి ఉదయము ఫ్రాంటియర్ మెయిలులో బొంబాయి వెళ్లిరి. అచ్చటనుండి వారు నాడు మద్రాసు బయలుదేరి వెళ్లెదరు. (అ. ప్రె.)

వేలము అమ్మకము

చైనాని కృష్ణయ్యచెట్టి ఇన్సాల్వెన్సీ పిటీషను నెం. 209/38.

మెసర్సు ముర్రె అండ్ కంపెనీ వారిచే యీ దిగువ బటములు యేలం వేయబడును. (1) తిరువత్తియూరు గ్రామములో షుమారు 2 యం. 74 సెంట్ల మెరక భూమితోట, కొబ్బరితోపు ది 1942 సం॥ సెప్టెంబరు 16-వ తేదీ బుధవారం ఉదయము 9 గం॥లకు తిరువత్తియూరు గ్రామచావడి యందు యేలం వేయబడును.

(2) కొరటూరు గ్రామములో 7 యకరముల పల్లపుసూను, ది 1942 సం॥ సెప్టెంబరు 16-వ తేదీ బుధవారం సాయంత్రము గం 2-30 లకు కొరటూరు గ్రామచావడి యందు యేలం వేయబడును.

ఇతరవివరములకు మద్రాసు హైకోర్టు ఆఫీషియల్ ఆసైనీగారికి గాని లేదా 2/18, మూంటుకోర్టు, మద్రాసునందలి యేలందారులకుగాని వ్రాసుకొనుము.

నోటీసులు

అనంతపురం జిల్లాజడ్జిగారి కోర్టులో O. P. 45/42

అర్జీదార్లు:—1. కురుడి పార్వతమ్మ, 2. లక్ష్మి నరసమ్మ మరియు నరసింహం పెనిమిటి నరసింహ గుప్త సాక్షి కరికి.

Respondents:—Nil.

లేటు పిన్ని వెంకట శివయ్యకు వాయిల్‌పాడు కన్యకపరమేశ్వరి నిధిలో రావలసిన రు. 1146-14-0 లు, ప్యారీ అండ్ కంపెనీలో డిపాజిట్ చేసియుండు రు. 300 లును, అర్జీదార్లకు లేటు పిన్ని వెంకటశివయ్య 16-4-40 లు వ్రాసియిచ్చిన రిజిస్టరువిలు ప్రకారం రాబట్టుకొనుటకు Succession Certificate యిప్పించవలెనని అర్జీదాఖల్ చేసుకొన్నారు. ఆక్షేపణగలవారు 16-9-42 పగలు 11 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెనని ఇందువల్ల తెలుపడమైనది.

అనంతపురం 27-8-42 | (Sd) ఎం. నారాయణరావు, అర్జీదారు వకీలు.

మద్రాసు హైకోర్టు ఆఫ్ జూడికేచరు ఆర్డినరీ ఒరిజినల్ సివిల్ జూరిస్‌డిక్షన్ ఓ. పి. నెం. 33 of 1942.

1913 ఇండియన్ కంపెనీస్ ఆక్టు 7 విషయములోను శ్రీరామ యెడ్యుకేషనల్ అసోసియేషన్ లిమిటెడ్, మచిలిపట్నం విషయములోను,

పిటీషనర్లు:—బి. కే. ఆర్. ప్రసాదరావు యింకా యితరులు.

పై విషయములో నదరు క్రెడిటర్ల పిటీషనుమీద 27-8-1942 మద్రాసు హైకోర్టు ఆఫ్ జూడికేచరువారు జారీచేసిన ఉత్తరువుమేరకు ఇండియన్ కంపెనీస్ ఆక్టు నిబంధనలప్రకారము పై తెలిపిన కంపెనీ వైండింగ్ అప్ కాబడవలెనని ఆర్డరు చేయబడినది.

(సం.) బి. వి. రామనరసు,
ఏ. ఎల్. నాయక్,
పిటీషనర్లతరఫు కౌన్సిలు.

బెంగాల్ నాగపూర్ రైల్వే కంపెనీ, లిమిటెడ్.

(ఇంగ్లాండులో స్థాపితము)

ప్యాసింజరు రైలులో కొన్ని సరకులు పార్సిల్సుగా పంపుటకు నిషేధము

ఈ రైల్వేలోని స్టేషన్లయందు 1942 సెప్టెంబరు 1 వ తేదీ లగాయతు, దినవారీ సరకులు పార్సిల్సుగా బుక్కింగు కంగీకరింపబడవు. ఈ సరకులు గుడ్సు రైలులో మాత్రమే బుక్కు చేసుకొనవలెను.

ఈ నిషేధము మిలిటరీ, ప్రభుత్వరవాణాలకు వర్తించదు.

నుజ్జులు, గోనెసంచులు, పంచదార, మిరపకాయలు, చర్మములు, తోళ్లు, ప్రత్తి, ఉన్ని, బాళీడబ్బాలు, పీపాలు, డ్రమ్ములు, నెయ్యి, ధాన్యము, బెల్లము, స్లీపర్లు, భారి శిలకలు మొదలగు కొయ్యపనిముట్లు, కొయ్య సామాను, భారీకొయ్యపెట్టెలు, (ఇది పట్లు రవాణా చేయుటకుగా ఉపయోగింపబడు భారీపెట్టెలకు వర్తించదు) చాపలు, గుడ్లు, రెల్లుకట్టలు, ముడి లేక పరునుచేయని పొగాకు, ఎండుఆకులు, నూనెలు, ఎముకల, కలప, నంటెనెరకు, బొగ్గుబస్తాలు, పెయింట్లు, చిన్నమంసములు, పసిపిల్లలతో పెట్టెబట్టలు, చక్రములు, చట్టములు, పంచదారమిట్టల రోలర్లు, పరిమన్ చక్రముల యిరుసుభాగములు, ఇనుము, ఉక్కు, లేక యితరలోహముల ఖడ్గములు, కడలు, ఇనుపకట్లు, తీగచుట్టలు, పచ్చగడ్డి, దుంపగడ్డి, బంగాళాదుంపలు, పసుపు, లోహపుముక్కలు, బద్దలలో బిగింపబడిన పైపులు, తోపుడుబళ్లు.

కమ్మర్షియల్ ట్రాఫిక్ మానేజరు.

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ శ్రావణ బ॥ సప్తమి 1942 సం॥ సెప్టెంబరు 2 బుధవారం

బు॥ ప ఉ 8-24 కృ ఉ 9-20 వర్జ్యం రా 2-52 మొ 4-37 కు శ్రీకృష్ణజయంతి.

బ॥ అష్టమి సెప్టెంబరు 3 గురువారం

సు॥ ప 10-6 రో ప 11-37 వర్జ్యం సా 5-49 మొ 7-35 కు.

ఆంధ్రపత్రిక

1942-వ సం॥ సెప్టెంబరు 1 తేది మంగళవారము

హిందూమహాసభ నిర్ణయము

హిందూమహాసభ బ్రహ్మాండమగు కార్యభారమును నిర్వహింపబూనినది. కాంగ్రెసు సంఘములు అక్రమసంస్థలుగా నిషేధింపబడిన సమయమున, ముస్లింలీగు దుస్సాధ్యమగు నాస్తివైఖరి నవలంబించుచుండ, ప్రస్తుత మేర్పడిన రాజ్యాంగ ప్రతిష్టంభమును దొలగించుటయు, ఇండియాకు బ్రిటనుకు గౌరవ మార్గమున నొకసమాధానము కుదురునటుల జేయుటయు, దేశములో జాతీయ వాంఛితమునకనుకూలముగ ప్రజాభిప్రాయమును సమీకరించుటయు దమ ధర్మ మని యీ సభవారు భావించుచున్నారు. ఈ ధర్మనిర్వహణమున హిందూమహాసభ విజయము గాంచినయెడల దేశము ధన్యత గాంచగలదు.

ఇపుడు హిందూమహాసభ కార్యసంఘము చేసిన తీర్మానము భారతజాతీయవాంఛితమును స్పష్టము చేసినది. భారతదేశస్వాతంత్ర్యమును వెంటనే ప్రకటించి, ప్రస్తుత రాజ్యాంగప్రతిష్టంభమును దొలగించుటకు వెంటనే ప్రధాన రాజకీయ పక్షములతో రాయబారములను ప్రారంభింపవలె ననియు అందు కోరబడెను. జాతీయప్రభుత్వనిర్మాణమును గురించియు, విధులనుగురించియు జేసిన తీర్మానభాగములు యీయుద్ధమున ఆక్సిసు రాజ్యములనోడించుటకు భారతదేశము ఏ విధముగ సిద్ధముగా నుండగలదో స్పష్టము చేయుచున్నవి.

బ్రిటను యిట్టితీర్మానములతో యెంతవరకు సక్రమ మార్గమునకు వచ్చునో, ముస్లింలీగు యెంతవరకిందు సహకారము జేయునో చెప్పుట సాధ్యముగాదు. అయినను హిందూమహాసభ గూడ బ్రిటనుకు కడపటి అవకాశమునిచ్చినది. బ్రిటను భారత జాతీయ వాంఛితములయెడ నిర్లక్ష్యభావమును విడనాడక భారతదేశ స్వాతంత్ర్యము నంగీకరించి, జాతీయ ప్రభుత్వమును నిర్మింపక పోయినయెడల హిందూమహాసభ తన కార్యక్రమమును మార్చుకొనక తప్పదనియు, భారతదేశము ఆత్మగౌరవముతో నికమీద అణగి యుండజాలదని బ్రిటను మిత్రమండలి తెలుసుకొనునట్టి మార్గములాలోచింపబడు ననియు హెచ్చరించిరి. ఈ మార్గము లే విధముగ నుండునో యిపు డూహింప బనిలేదు. ప్రస్తుత క్లిష్టపరిస్థితిలో బ్రిటనువిధి యెట్టిదో వివరింపబడినది. ఆ విధిని నెరవేర్చుటకు బ్రిటను పూనుకొనునా అనియే ప్రశ్న.

స్వతంత్ర భారతదేశమే యీ సమయమున బ్రిటనుకును మిత్రమండలికిని బాసటనై నిలిచి యుద్ధవిజయమునకు సర్వవిధములు తోడ్పడ గలదని తెలుసుకొనంత వరకు బ్రిటను వైఖరిలో మార్పు రాజాలదు. ప్రజాస్వామ్యస్వాతంత్ర్య రక్షణోద్దేశముతోనే యీసంగ్రామమును జరుపుచున్నటుల నుద్ఘోషించు బ్రిటను గాని, మిత్రమండలి రాజ్యములుగాని భారత స్వాతంత్ర్య వాంఛితమును వెంటనే సఫలము జేయుటకు దోడ్పడకుండుట విపరీతమని వారికి తోచనపుడు చేయగల్గిన దేమి? హిందూమహాసభ బ్రిటిషు ప్రభుత్వ ప్రతినిధులతోను ప్రధాన రాజకీయ పక్ష నాయకులతోను సాధ్యమైనయెడల రాయబారములు జరుపుట కొక ఉపసంఘమును నియమించెను. రాజకీయపక్షములన్నియు అల్పసంఖ్యాక మతసమస్య లిపుడడ్డు రాకుండ యేకైక జాతీయ వాంఛితము నే ప్రధానముగ నెంచి బ్రిటను స్వాతంత్ర్యప్రకటన జేయుటకు దగినప్రోద్బలము గలుగునటుల యీ ఉపసంఘము చేయగల్గిన యెడల మంచిదే. కాని ముస్లింలీగు వైఖరియు, కాంగ్రెసునాయకుల నిర్బంధ పరిస్థితియు నిందు కనుకూలించు నని తోచదు. బ్రిటనే ప్రజాభిప్రాయమును గమనించి ప్రస్తుత క్లిష్టసమయమున తన వైఖరిని మార్చుకొననలెను. బ్రిటిషు పార్లమెంటు కార్మిక సభ్యుడు డాబీగారు మాంచెస్టరు గార్డియనులో వ్రాసినట్లు "బ్రిటను ఉపజ్ఞతో ఉదారవంతమగు విధానమును అవలంబించవలెను. భారతదేశ నాయకులను విడుదల జేయవలెను. వారలను విడుదలచేసినంత మాత్రమున యీ సమస్య పరిష్కారము గాదు. నిర్బంధించినను పరిష్కారము కాలేదు. జాతీయ ప్రభుత్వ నిర్మాణమునకు దోడ్పడి మిత్రమండలిరాజ్యములు మధ్యవర్తిత్వమును జరుపుటకు దగిన అనుకూల శాంతపరిస్థితిని గలుగజేయవలెను."

వ్యాఖ్యలు-విమర్శలు

ఒక్క కలంపోటుతో బొంబాయి గవర్నరుగారు బొంబాయి కార్పొరేషనులోని మైనారిటీని మెజారిటిగా మార్చివేశారు. సభలకు హాజరు కావలసిన సభ్యుల నిర్ణీత సంఖ్యను కొత్తగా అమలు జరిపిన చట్టం ద్వారా తగ్గించటంచాత, అధికసంఖ్యాకులైన కాంగ్రెసుసభ్యులు సభలకు వచ్చినా, రాకున్నా అల్పసంఖ్యాకులే కార్పొరేషను వ్యవహారాలన్నిటిని నిర్వహించవచ్చు. ప్రభుత్వచర్యవల్ల బొంబాయికార్పొరేషనులో ప్రజాస్వామ్యపద్ధతి అంతరించినట్లే. బొంబాయికార్పొరేషనులో మైనారిటీయందున్న సభ్యులకుగాని, ప్రభుత్వంవారికి గాని ఈ విధానం ఎంతవరకు సంతృప్తి నివ్వగలదో చెప్పలేము. కార్పొరేషనుచే రద్దుచేసిన ప్రభుత్వంవారు స్వయంగా పరిపాలించబూనికే, ఈ పద్ధతికి గల భేద మేమి?

* * *

బొంబాయి ప్రభుత్వంవారవలంబించిన పద్ధతు లెటువంటివైనా, మదరాసు ప్రభుత్వంమాత్రం ముక్కుకుసూటిగా నడవటంలో నమ్మకంగలవారుగా కన్పిస్తున్నారు. ఈ మధ్యను మధుర పురపాలక సంఘాన్ని రద్దుచేశారు. కాలికటు పురపాలకసంస్థను కూడా ఆరుమాసాలవరకు రద్దుచేసినట్లు నేడు ప్రకటించారు. ఈ మునిసిపాలిటీలు రెండున్నూ దాదాపు లక్ష పైచిలుకు జనసంఖ్య కలిగినవే గాని చిన్నవికావు.

* * *

ఈ పరిస్థితులన్నిటిని గమనించినట్లయితే మనం ఏ శతాబ్దంలో నివసిస్తున్నాం? ప్రజాస్వామ్య సిద్ధాంతంలో మన పాలకులకు విశ్వాసం అంతరించిందా? ప్రపంచం యావత్తూ ఆదిమ, ఆటవిక, అనాగరక నీతికి తిరిగి పోయిందా? బ్రిటను ఈ యుద్ధంలోకి తానెందుకు దిగినదని ప్రకటించుకుందో ఆ లక్ష్యాన్నే మరిచిపోయిందా? అక్షరాజ్యాలకు అనులులోవుండే నియంతృత్వ విధానానికి ఇండియాలో ప్రస్తుతం అనుసరింపబడే పద్ధతులకు సామ్యత్వ మేమి? ఆసే మంటేపోలు సామాన్యపౌరుడికి వైదేశం తట్టక పోవు. ఈ ప్రజాస్వామ్య విరుద్ధచర్యలైనా ప్రజానియోజితమంత్రివర్గాలు లేని గవర్నరులచే పరిపాలించబడే రాష్ట్రాలలో మాత్రమే జరుగుతూ వుండటం గమనించదగిన విషయం.

స్టాలిన్‌గ్రాడు నగరమునకు ఒత్తిడి తగ్గినది

డాన్ పడమటితీరమున రషియను పురోగమనము

దక్షిణమార్గమునకూడా జర్మనుల వెనుబాటు

మాస్కోరంగంలో రెజెవుముట్టడి

మాస్కో, ఆగస్టు 31:—

స్టాలిన్గ్రాడుకు దక్షిణమునుండి వచ్చు మార్గమున జర్మనులు ముందుకు పోజాలకున్నారు. ఇచ్చట వారు విఫలులైనచో స్టాలిన్గ్రాడు రక్షణలను వారు భేదించుట దుర్లభము.

స్టాలిన్గ్రాడు రంగం

మాస్కో, ఆగస్టు 31:—

స్టాలిన్గ్రాడుకు ఉత్తరమున డాన్‌నదిని దాటి నదియొక్క తూర్పు ఒడ్డును చేరుకొని వచ్చుటనుండి ముందుకు త్రోసుకొని వచ్చుచున్న జర్మను సేన నిలువరింపబడినట్లు నిన్నటివార్త వచ్చినది. ఒక స్థలము రషియుల వశమయ్యెను. ఈ స్థలముకొరకు చాలా తీవ్రమైన పోరాటము జరిగినది. ప్రతి పిడిలోను, ప్రతి ఇంటివద్దను ఉభయపక్షమైనికులును తలపడిరి. ఇచ్చట రషియను సేన ఎట్టి నష్టమునకు లోనుగాకుండ కొన్ని కొండలను ఆక్రమించి ఆ కొండలమీదినుండి జర్మనులపై విజృంభించి విశేష నష్టము కలుగజేసెను.

రషియను పురోగమనము

డాన్‌నది పడమటి ఒడ్డున ఇంకను స్థిరపడియున్న రషియనుసేన శత్రుసేనలను కొట్టుకొని కొంతమేరకు ముందుకు పోయినట్లు రషియను సైనికాధికారవర్గము వెలువరచిన ప్రకటనలో కలదు.

దక్షిణమార్గమున జర్మనుల వత్తిడి తగ్గినది

స్టాలిన్‌గ్రాడుకు దక్షిణమునుండి వచ్చు మార్గమున గూడా జర్మనుల వత్తిడితగ్గిపోయినది. కాటల్నికోవోనుండి ఈ దారిగా నగరమును సమీపించుచున్న శత్రుసేన తిరుగుముఖము పట్టుటకు తటస్థించినయెడల నగర రక్షణలను భేదించుటకు జరుగు ఇతర ప్రయత్నము సఫలము కావని గట్టిగా చెప్పవచ్చును.

కడచిన 24 గంటలలో నగరమువంకకు ఎటువైపునుండియూ శత్రువు ముందుకు వేయలేదని తటస్థదేశమగు స్వీడెనుకు సమాచారము తెలిసినది.

రషియను ప్రకటన

మాస్కో, సెప్టెంబరు 1:—

చివ్వరకు వెలువడిన ప్రకటన:—

స్టాలిన్గ్రాడుకు ఉత్తరమున రషియను సేనలలో చొరిన శత్రుసేనతో భయంకరమగు యుద్ధము జరుగుచున్నది. శత్రువు విశేషముగా నష్టపడుటవల్ల క్రొత్తసేనలను తీసికొని వచ్చుటకు ప్రయత్నించుచున్నాడు. ఒక క్రొత్తసేన మార్గమధ్యమున నిశ్శేషమొనరింపబడినది.

డాన్ పడమటితీరమున రషియనులు శత్రువును నెట్టుకొనుచు ముందుకుసాగిరి. ఇచ్చట ఇటాలియనుసేనల ప్రతిఘటనము కేవలము నిరుపయోగమయ్యెను.

నగరమునకు దక్షిణమునుండి వచ్చుమార్గమున రషియను సేనలలో జొరబడినశత్రుసేన ఆత్మనినాశనమును తెచ్చిపెట్టుకొనెను.

మాస్కోరంగం

స్టాలిన్గ్రాడు వాల్గానది దక్షిణభాగమున నున్నది. మాస్కోరంగంలోని రెజెవుపట్టణము వాల్గానది ఉత్తరభాగమున నున్నది. రెండును వాల్గానది ఒడ్డుమీదనే యున్నవి.

రెజెవుముట్టడి

రెజెవుపట్టణమును రషియనులు మూడు వైపులనుండి ముట్టడించిరి. పట్టణమునకు క్రొత్త జర్మనుసేనలు సప్లయిలు కొన్నివచ్చినవి. ఇంకను కొన్ని శత్రుసేనలు రాకుండ పట్టణమునకు పడమర రషియనులు అడ్డు నిలిచిరి.

మూడు వైపులనుండి ముట్టడి ప్రారంభమైనను పట్టణముయొక్క ఉత్తరభాగములోనే రషియను విజృంభణ మెక్కువగా నున్నది. రషియను ఫిరంగులు విడువకుండ గుండ్లు ప్రేల్చి పట్టణదుర్గములను పడగొట్టుచున్నవి.

రెజెవుకు దక్షిణమునను, ఘటనుక్కకు తూర్పునను నున్న పోరాటములాయి గొరోడిష్చీలో జర్మను రక్షణలు చాలా బలమైనవి. ముఖ్యగా పారుచున్న నదిచుట్టునున్న ఎత్తయిన ప్రదేశముమీద నల్లపై ఏపై అడుగుల ఎత్తున కోటలు చాలా ఉపయోగకరముగా నిర్మింపబడినవి.

శత్రుబలము

రెజెవు - ఘటనుక్క ప్రదేశములో శత్రుసేన లంతే ఎక్కువగాలేవని తెలుచుట పొరపాటు. రషియను వీ ప్రాంతములో దాడి బయలుదేరదీయదురని భయపడి బారు మైళ్లకు 9 వేలమంది జర్మను శత్రుసైనికులు చొచ్చున అమరి యున్నారు.

జర్మను విమానములు

ఇచ్చట రషియనుల తాకిడిని భంగపరచుటకు శత్రువు ముఖ్యముగా విమానములమీద ఆధారపడెను. రెజెవు - స్మాలెన్స్కు - న్యాజ్మా త్రికోణాకార ప్రాంతమునందుచిన నాలుగువందల విమానములను జర్మనులు, రషియనులపై పంపిరి. రెజెవు పట్టణమువంకకు రషియను పురోగమనము ప్రారంభమైన ఆరవరోజున జర్మనులు మరికొన్ని విమానములను కూడా పంపి రోజుకు 350 సార్లు విమానదాడులు గావించిరి. ఇందువల్ల రషియనుల పురోగమనము తాత్కాలికముగా స్తంభించినను మరల ఇప్పుడు యథాప్రకారముగా కొనసాగుచున్నది. వీరిని అరికట్టుటకుగాను శత్రువు స్టాలిన్గ్రాడు రంగమునుండి కొన్ని విమానముల నిచ్చటికి తెప్పించుకొనవలసివచ్చును. స్టాలిన్గ్రాడు రంగంలో జర్మను విమాన బలమీ విధముగా తగ్గినచో అచ్చట జర్మను పురోగమనము స్తంభించును. శత్రువుకు కర్తవ్యనిర్ణయము సులభముగాని పరిస్థితి యుదయించినది.

వర్షమువల్ల రషియనుల కాటంకము

ఈ ప్రాంతమున యిప్పుడు దట్టముగా వర్షములు కురియుచున్నవి. నేల యంతయు బురదమయమై రషియనులు ముందుకు పోవుటకు దారి యిచ్చుటలేదు.

కాలినిను ప్రదేశము

మాస్కో, సెప్టెంబరు 1:—

కాలినిను ప్రదేశములో మూడు స్థలములను రషియనులు పట్టుకొనిరి. జర్మను సేన 800 మందిని నష్టపరచుకొనెను.

కాకససు రంగం

స్టాలిన్గ్రాడు నగరమును కాకససురంగంలో గ్రాజ్నీ పెట్రోలుగనులను జర్మనులు చలికాలము ప్రారంభమగులోపుగా పట్టుకొనకున్నచో వారిసంత్సర మింతవరకుపడ్డ ప్రయాస వ్యర్థమగును.

గ్రాజ్నీ మార్గమున శత్రువు నది దాటలేదు

కాకససు తూర్పుభాగమున గ్రాజ్నీకి పోవుమార్గములో ప్రోఖ్లాదనయావద్ద టెరెక్ నదిని శత్రువు దాటకుండ రషియను కాసాక్ సైనికదళము లడ్డుపడినవి. వాటి తిరుగుదాడులు కొన్ని ఫలవంతమైనవి. ఇచ్చట జర్మనుదాటి తగ్గినదని చెప్పవచ్చును.

క్రాస్నోడారు దక్షిణమున

కాకససు పడమటిభాగమున క్రాస్నోడారుకు దక్షిణమున రషియనులు తెగబడి జర్మనులను వేధించుచున్నారు. నల్లసముద్రపు రేవులవంకకు రానిచ్చుటలేదు.

క్రాస్నోడారుకు దక్షిణమున రషియను సేనల చేనుకన్పడుచున్న ఆకాశమునుండి దిగిన శత్రుసైనికు లొక్కరు మినహాయించి నాశనమైరి.

రషియను విమానదాడులు

బర్లిను, కోనిగ్‌బర్గు డాంజిగు స్టెట్టినులపై రషియను విమానములు శనివారంరాత్రి బాంబులు వేసినప్పుడు 91 మంటలు బయలుదేరినట్లును, 21 పేలుడుశబ్దములు వినబడినట్లును రషియను రేడియో ప్రకటించినది.

టర్కీ సర్వసిద్ధంగా ఉన్నది

టర్కీప్రధాని ప్రసంగం

అంకారా, సెప్టెంబరు 1:—

టర్కీలో స్వతంత్ర ప్రజాస్వామ్య ప్రభుత్వ మేర్పడి 20 సం॥ లైనది. నేడు 20వ వార్షికోత్సవం. ఈసందర్భంలో టర్కీ ప్రధానియగు సరజోగ్లూగారు ఉపన్యసించుచు ఇట్లు చెప్పిరి:—

"టర్కీ సైన్యం యుద్ధమునకు సర్వసంసిద్ధంగా ఉన్నది."

మనము చెప్పకొనదగ్గసంగతులు మూడు గలవు. మొదటిది, నేటిఉత్సవ విశేషము రెండవది, మనదేశంలో ఎబిజానులో ధూళంపమునకు మన ప్రజలు స్థైర్యము కోల్పోకుండుట. మూడవవిశేషమేమనగా, మన సైన్యము యుద్ధసన్నద్ధముగా నున్నది.

ఈజిప్టుయుద్ధపునఃప్రారంభం

బ్రిటిషు సాధికార ప్రకటన

అలామీన్ ప్రాంత దక్షిణభాగమున ఎల్‌హిమెమెయిటువద్ద జర్మను సేనల సంరంభము

లండను, సెప్టెంబరు 1:—

ఈజిప్టుయుద్ధము మరల ప్రారంభమైనట్లు బ్రిటిషు ప్రకటన వెలువడి;

ఎల్‌హిమెయిమెటువద్ద యుద్ధం

లండను, సెప్టెంబరు 1:—

"సోమవారముదయం అలామీన్ ప్రాంత దక్షిణభాగమున నున్న జర్మను సేనలు ఎల్‌హిమెయిమెటువద్ద ముందుకు త్రోసికొని వచ్చెను. ఇటాలియను సైనికదాడులు మరలింపబడినవి. కాని శత్రువు తిరిగివచ్చుటవల్ల ఇంకను యుద్ధము కొనసాగుచున్నది." అని బ్రిటిషు పత్రికటనలో కలదు. ఎల్‌హిమెయిమెటు అలామీను పట్టణమునకు 25 మయిళ్ల దక్షిణమున క్వాటరాపల్లపు ప్రదేశం వద్దనున్నది. క్రమముగా శత్రువిజృంభణము హెచ్చునని భావించవచ్చును.

రాయిటరు ప్రత్యేకవిలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

"ఇప్పుడు శత్రుదాడి ప్రారంభమైన క్వాటరా పల్లపు భూమి చవిటినేల అగుటవల్ల టాంకులు సరిగా నడువజాలవు. సముద్రమునుండి శత్రుసేనల కిందింపుటగాని, లేక విమానముల మీదనుండి శత్రుసేనలు దిగుటగాని జరుగవలెను. ఇట్లుచేయుట అంత సులభము కాదు."

విమానసంరంభము హెచ్చుట

కడచిన కొద్దిరోజులనుండి విమానములు బ్రిటిషు వారలను తీవ్రముగా ప్రతిఘటించి అంతకుముందు బ్రిటిషు ప్రతిఘటనమే లేకుండెను. భయముకూడ కొలదిగా హెచ్చినది.

హార్గమినాటినుండి నలుగు ఈజిప్టుపునచ్చోటలను ధ్వంసము చేయ సోలుం - సిడిబరాని మార్గము కురిసెను. శత్రుసైన్యము నాశనమైనవి.

టోబ్రూకు రేవులోనుండి యుద్ధము మీద బ్రిటిషు అధికారులు బాంబులుకురిపించి కలుగజేసెను. రేవు ప్రదేశము లేచినవి. టోబ్రూకు సవిసైనికుల గుడారములకు చిల్లలు నిప్పంటుకొనెను.

శత్రు నౌకా నష్టి

మొత్తం 4 శత్రునౌకలు పిటిలో ఒకటి మధ్యధరాసముద్రంగా పెట్రోలు కొనివచ్చుచున్నవి ఆ మూలాగ్రముగా మంటలు.

ఈజిప్టునుండి బ్రిటిషు విక్రీటుమీదను, గ్రీసులో కొరింతను బాంబులువేసి వచ్చుచున్నవి.

చైనాలో జపాను అపజయకారణము

ఇండియా వైజపానుదండయాత్ర ప్రయత్నం

అమెరికను అధికారప్రముఖుల అభిప్రాయములు

ఢిల్లీ, సెప్టెంబరు 1:—

అమెరికాలోని వాషింగటను నగరంలో జవాబుదారీ గల ప్రభుత్వాధికారప్రముఖులు ఇట్లు చెప్పుచున్నారు:—

సోలామాను దీవులలో జపానువారు ఓడింపబడిరి. చైనాలో కూడా అనేక పట్టణములలోనుండి జపాను సేనలు తొలగివేయబడినవి. ఆపట్టణములనుచైనావారు తిరిగి ఆక్రమించిరి.

చైనాలోని చైనాసేనలు విజయము పొందుటకు కారణ మేమనగా, అచటి జపానుసేనలు అచటినుండి ఇండియామీదకు దండెత్తునిమిత్తమై తీసికొనిపోబడుచున్నవి.

సోలామానుదీవులవద్ద అమెరికను సేనలు దిగి అచట జపానువారిని యుద్ధమునకు కవ్వించుటవల్ల జపానువారు తమ సైనిక నావికబలమును సోలామాను దీవులవద్దకు చేర్చి యుంచుకొనవలసినవారగుచున్నారు. దక్షిణమందు ఆకస్మికంగా అచట మిత్రజ్వాలవారు విజృంభించగలరో తెలియదనే కారణంచేత జపానువారు చెదరి ఎప్పటికప్పుడు తమ జాగ్రత్తలో తాము ఉండుటకై అచట జపాను సైనిక నావికబలమును కొంత జపానువారు కేంద్రీకరింపవలసి వచ్చుచున్నది.

ప్రస్తుతం సోలామానుదీవులవద్ద అమెరికను సేనలు జయము పొందినవి. కాని యిది స్థిరమైన విజయముగా భావించి నిర్భయముగా నుండుటకు వీలులేదు. చైనాలో చికియాంగరాష్ట్ర సముద్రతీరంలోని విమానాశ్రయముల నుండియే ఇదివరలో అమెరికను విమానాలు ఎగిరివెళ్లి జపాను ముఖ్యపట్టణమైన టోకియోనగరంమీద బాంబులు వేయగల్గెను అందువల్ల చికియాంగరాష్ట్రీయములోని ప్రాంతములను తమవశమం దుంచుకోవలెనని జపానువారు సంకల్పించుకొని, ఆప్రకారంగా వశపరచుకొనిరి. కాని, ఆ ప్రదేశముల నన్నింటిని చైనావారు ఇప్పుడు తిరిగి ఆక్రమించుచున్నారు. ఇందువల్ల జపానుమీదకు మిత్రమండలి విమానదాడివల్ల ఎక్కువప్రమాదము కలుగగలదు. కనుక జపానువారు తమ సేనలను ఇతర ప్రాంతాలకు పంపుటకు వెనుదీయుచుందురు.

వర్షాకాలం పూర్తి అయినతర్వాత ఇండియా మీదకు దండెత్తవలెననే సంకల్పమును జపానువారు విరమించుకోవలసి వచ్చెనని కొందరు ఊహించిరి. కాని, జపానువారు ఎక్కడో ఏ చైనాపునో తమ దండయాత్రను సాగించుటకు సన్నాహములు చేయుచునే యున్నారు. కనుక ఇండియా మీదకు జపానువారు దండెత్తి రాగలరనే ఉపద్రవమింగను యథాప్రకారముగానే యున్నది.

జర్మను ప్రజలకు హిట్లరు విజ్ఞప్తి

శీతకాల సంరంభమునకు సహాయము చేయవలె

బ్రిటిషు అమెరికనువైఖరి విషయ

లండను, ఆగస్టు 31:—

నేడు హిట్లరు జర్మను ప్రజలకు విజ్ఞప్తి చేయుచు శీతకాల సంరంభమున త్యాగము జేసి సహాయము జేయవలెనని కోరెను. జర్మనుసేనలు యెన్నియో కష్టములలోనై త్యాగముల జేయుచుండగా, యింటపట్టున నున్న ప్రజలు యుద్ధ రంగమునున్నవారికై త్యాగసంసిద్ధులు గావలెన యుద్బోధించిరి.

ఆయన యింకను యిట్లు చెప్పెను:— మారప్రాచ్యమున నున్న లక్షలాదిజనమును మాతో ఒడంబడికే చేసుకొనెను అందరు చేతబోల్షివికు క్రౌర్యమునకు గాను ఆంగ్లో సాక్సను ధనవంతుల దోపిడికి గాని మనదేశము బాసోహమనదు. బ్రిటను అమెరికా నూత్నసభ్యప్రపంచాన్ని సృష్టించ గోరినట్లయితే వారు సాంఘిక సమస్యలను పరిష్కరించుకొనగోరిన జర్మనీపై బడు లేల? జర్మనీ మిత్ర సైనికసహాయముతో యుద్ధముచేసి బరోపా ప్రజలకుండుటకు తావు లేకుండ చేసెను" ప్రపంచాని కంతకు ధర్మదాతలని చెప్పుకొనే యూజు వెల్టు, చర్చిలు, స్టాలిను బరోపీయులను తింటి లేకుండా మాడ్చవలెనని తలపెట్టిన ప్రయత్నం విఫలమైనది. యుద్ధసమయంలోగాని శాంతిసమయంలోగాని జర్మనుప్రజల భవితవ్యమును కార్యరూపేణ సిద్ధపరుప గోరుచున్నాను. ఇంగ్లాండులోను అమెరికాలోను వలెనే మాటలతో సృష్టిపరుపగోరుటలేదు. 1939లోను 1940లోను 1941లోగూడా మనశత్రువులు బుద్ధిహీనులై జర్మనుప్రజలలో అంతఃకలహాలు గలుగజేసి 1918లోకంటె హీనమైన వర్సైలీసును అంటగట్టవచ్చునని కొనిరి. కాని మనము యీ స్వర్గదురాశాపరులయొక్కయు, బోల్షివికుజంతువులయొక్కయు ఆశలు నాశనమయ్యేటట్లు చేయవలెను. ఈ యుద్ధము దేశములను కాజేయు దురాశాలిజయమునకు దోడ్పడదనియు, లేనివారి విజయముతోనే ముగియుననియు స్పష్టము చేయవలెను.

చెన్నరాష్ట్రస్థితి

క్రమస్థితి ఏర్పడుచున్నది

మదరాసు, సెప్టెంబరు 1:—

దేవకోటిలో ఒక స్కూలులో రెండు సాకలు తగులబెట్టబడినవి. రాష్ట్రంలో యితరచోట్ల అల్లరులేమీ జరిగినట్లు వార్తలు రాలేదు అని ప్రభుత్వ ప్రకటన తెలుపుచున్నది.

కేరళ రోజ్ సోప్
అందమును చేకూర్చును

అన్ని విధముల వేగులు
కడుపు జబ్బులకు

HEWLETT'S
అజీర్ణముకు
MIXTURE

ఏ వయసులో నైన
పుచ్చుకొనవచ్చును

హ్యూలెట్సు మిక్స్చరు

మంచి మందులషాపులలోను
కెమిస్టు వద్దను దొరకును.
మరియు 10 ఔన్సుల సీసాలలో
అమ్మబడును.
12

అసమానమైన
రేడియం
ఎమరి



రేడియం ఎమరీ తగినగ్రేడెడ్ గ్రెయిసులలో 10, 12, 14, 16, 18, 20, 30, 40, 50, 60, 70, 80, 90, 120, 150 & 200 మెష్ సప్లయి చేయబడును.

రేడియం ఎమరీ లైసుమిల్లులు, పిండి మరలు, ఎమరీ పేపరు, ఎమరీసుడ్డి తయారు చేయుటకు, గ్రైండింగ్ వీల్సు, మెటల్ యిండస్ట్రీ, ఆప్టికల్ యిండస్ట్రీ, యెలెక్ట్రో ప్లేటింగ్, వాల్వుగ్రైండింగు మొదలైనవాటికి నుపయోగించును.

సోల్ ఏజంట్లు:— ఆనంద బ్రదర్సు,
గోరి బిడ్ మార్ (మైసూరు సంస్థానం)

రేడియం ఎమరీ దుకాణములందు
దొరకును.

సౌత్ ఇండియా కార్పొరేషను
(మద్రాస్) లిమిటెడ్,
ఎంగారు బిల్డింగ్సు, బెజవాడ.

ఫ్యాక్టరీ సరుకు
టీ
శ్రేష్ఠమైన అస్సాం
డార్జిలింగు రకము.
ప్యాకిట్లు & డిస్ట్రిబ్యూటర్లు:
CALCUTTA STORES LTD.
13, David Joseph Lane,
CALCUTTA.
జాబులు యింగ్లీషులో వ్రాయవలెను.
M.P.S.S.

ఆర్షరసాయనశాల,
ముంబాయి.
ఆయుర్వేదౌషధములకు నిలయము

ఆంధ్రదేశ వార్తలు

కందుకూరు

ఆగస్టు 28:—స్థానిక జిల్లాబోర్డు హైస్కూలు విద్యార్థిమండలి సారస్వత శాఖ ప్రారంభోత్సవం నేటి సాయంత్రము శ్రీ చుండి జగన్నాథంగారిచే కావింపబడినది. సభకు శ్రీ విస్సా వరలింగంపంతులుగారు అధ్యక్షత వహించిరి. (ఒ. వి.)

చిత్తూరు

ఆగస్టు 27:— గత వత్సరము జరిగిన చిత్తూరు మ్యూనిసిపలు టైఎలెక్షనులో, మ్యూనిసిపలు కమిషనరు, వైస్ చైర్మను, మానేజరు మున్నగు అధికారులు తన పరాజయమునకై రికార్డును ఫోర్జరీ చేసినట్లు పరాజయము పొందిన రుద్రప్పిళ్లెగారు పిటిషను పెట్టగా సబార్డినేటు జడ్జి ప్రాసిక్యూషను వుత్తరువు చేసిరి. దానిపై అపీలు చేయగా జిల్లాజడ్జి న్యూసాంగారు ప్రాసిక్యూషను వుత్తరువును రద్దుచేసిరి. (స్వ.వి.)

శ్రీకాకుళం

ఆగస్టు 28:—శ్రీ॥ శ్రీ॥ వరహాగిరి జోగయ్య పంతులుగారి కనిష్ఠ పుత్రులు గిరిగారి సోదరులు నగు కామర్చంద్రసేన్ గారు సోమవారం (17 తేదీన) టయిఫాయిడ్ జ్వరముచే శ్రీకాకుళమున దివంగతులైరి.

వీరు స్థానిక నిర్మాణకార్యక్రమ కార్యదర్శిగను, కాంగ్రెసు నాయకులుగను సర్వజనాదరణము పొందిన యువకులు. వీరు తమ సోదరుడు తల్లి, భార్య, పిల్లను విడిచిరి. వీరి ఆత్మకు శాంతి చేకూరుగాక. (స్వ.వి.)

వెనుకొండ

ఆగస్టు 28:—ఇచట పోలీసు సర్కిల్ యిన్సుపెక్టరుగానుండి, కలకత్తాలో సుమారు పది నెలలు స్పెషల్ డ్యూటీ పనిచేసి వచ్చినట్టి శ్రీ జె. సి. విఠాల్‌సింగుగారిని గుంటూరుజిల్లా గురజాల పోలీసు సర్కిల్ యిన్సుపెక్టరుగా వేసినట్లు యుత్తర్వులొచ్చినవి.

ఇచట నేమనరీ సబ్ మేజస్ట్రేటుగానున్న శ్రీ యం. కరియప్ప బి. ఎ. గారు అనంతపురం కలెక్టరుఆఫీసుకు ఇంగ్లీషు హెడ్ క్లర్కుగా మార్చబడినందున, వారి స్థానమునకు నియమింపబడిన జనాబ్ దావూద్ ఖాన్ గారు నిన్నటివనం ఛార్జి పుచ్చుకొనిరి. (స్వ. వి.)

తుని

ఆగస్టు 29:—తూర్పు గోదావరి జిల్లాకలెక్టరు టి. భాస్కరరావుగారు మున్నటిరోజున యిచటికివచ్చి యీ డివిజనులోనున్న గ్రామకరణములందరికి బియ్యము, కిరసనాయిలు అమ్మకములలో ప్రజలకు బాధలేకుండా వుండునటుల తగిన ఏర్పాట్లు చేయుటకు ఉత్తరవులిచ్చిరి యీ పట్టణములోను, ప్రాంత గ్రామములలోను తగినంత కిరసనాయిలు లేక ప్రజలు బాధపడుచున్నారు.

మొన్నటి రోజున యిచట సబురిజిస్ట్రారుగానుండిన కోటిపల్లి కృష్ణమూర్తి గారు, బదలాయింపు అయినందున వారిస్థానే ఇంగంటి సీతారామస్వామిగారు ఛార్జి పుచ్చుకొన్నారు. (స్వ. వి.)

నరసాపురం

ఆగస్టు 29:—నరసాపురం పంచాయితీ బోర్డు అధ్యక్షు యెన్నిక నిన్న జరిగియుండెను. ఇచ్చట న్యాయవాదియైన శ్రీయుత రామవరపు వెంకట్రామయ్యగారు యేకగ్రీవముగా అధ్యక్షులుగా నెన్నుకొనబడిరి అందుకున్ను, బోర్డుకు వీరుగాక, యింకను 10 న్యాయవాదులు పోటీలేకుండా యెన్నుకొనబడినందుకును నిన్న నరసాపురం బార్ అసోసియేషనువారు అల్పాహారవిందునిచ్చిరి. విందుకు యిద్దరు సబుజడ్జీలున్ను, జిల్లామున సబులున్ను గూడా వచ్చియుండిరి.

మొన్నటి దినమున నరసాపురం నితంతు శరణాలయంలో ఒంగోలు కాపురస్థురాలైన శ్రీమతి రంగనాయకమ్మకున్ను, కృష్ణాజిల్లా కాపురస్థులు శ్రీయుత ప్రక్కి సీతారామయ్యగారికిని వైభవముగా వివాహము జరిగియుండెను. (స్వ వి.)

నంద్యాల

ఆగస్టు27:— గోవిందపల్లె గ్రామమున (కరువుళ్ల తాలూకా)యందు దాదాపు 21 బస్తాల వడ్లను, ఒక వర్తకుని యింటివద్దనుండి దొంగలించుకు పోయినట్లుగా దెలియనగుచున్నది.

పోలీసువారు దర్యాప్తు గావించుచున్నారు.

యిచటి మునిసిపల్ హైస్కూలునందు త్రింజి తరగతుల వుపయోగార్థము త్రొత్తగా నిర్మించబడియున్న కొట్టములందు ఒక దానికి సోమవారం రాత్రి నిప్పంటుకొని పరపరామప్రీతియయ్యెను. అగ్ని ప్రమాదమునకు కారణము దెలియనగుటలేదు. అగ్ని ప్రమాదమునకు కారణములను పోలీసువారు దర్యాప్తు గావించుచున్నారు. (స్వ.వి.)

హిందూ మహాసభ తీర్మానము

(1 వ పేజీ తరువాయి)

యిప్పుడు శత్రువులవల్ల యిండియాకు మహాభయంకరమైన విపత్తు కలుగుటకు సిద్ధముగా వున్నది. ఈ సమయములో జాతీయతను కాపాడుటకు ప్రజలందరున్ను మనఃపూర్వకముగా కార్యతనమునకు సహాయము చెయ్యవలెను. గనక బ్రిటను దొరతనమువారు వెంటనేయిండియా స్వతంత్రదేశమని ప్రకటించవలెను. ఇండియాలో వెంటనే జాతీయ ప్రభుత్వ మేర్పడవలెనని ప్రజలందరున్ను కూడా అత్యధికముగా కోరుచున్నారు. భారతీయులను మిక్కిలి మౌఖ్యముగా ఆకర్షించదగిన సూచనలను శత్రుదేశాలవారికవకాశమునకలుగజేయగూడదు. గనక యిండియాకు వెంటనే సర్వవిధములా సమగ్రమైన స్వాతంత్ర్యమునే వీరియ్యవలెను. తమ పేలుకొరకే వీరిలాగు చేయవలెను.

ఈ కోరిక నిరాకరింపబడిన

భారతీయుల జాతీయ ఆశయములను యిటుపైనికూడా బ్రిటను దొరతనమువారు నిర్లక్ష్యముగా తృణీకరించేయడలను వారు వెంటనే యిండియాలో సంపూర్ణ ప్రభుత్వాధికారముగల జాతీయప్రభుత్వము నేర్పరచనియడలను మాపక్షమువారి విప్పుడనుపరిస్తున్న కార్యక్రమమును మేము మార్చుకొనడము లేప్పనిసరిగా యేర్పడుతుంది. ఆత్మగౌరవముగల భారతజాతిని శాశ్వతముగా పరాధీనస్థితిలో వుంచుట అసంభవమని బ్రిటను మిత్రమండలివారు నిర్ధారణగా తెలుసుకొనుటకు తగిన సమర్థమైన క్రొత్తకార్యక్రమమును మా పక్షమువారు నిర్ణయించవలసిన అవసరముకూడా కలుగుతుంది.

ఈ క్లిష్ట సమయంలో మహాసభ బాధ్యత

కాంగ్రెసుసంఘములన్నియున్ను అక్రమ సంఘములే అని దొరతనమువారిప్పుడు ప్రకటించారు. ముస్లింలీగువారు కేవలము అసాధ్యమైన అభావపద్ధతినే యీవిషమపరిస్థితులలోకూడా అవలంబిస్తున్నారు. గనుక దేశములో యిప్పుడేర్పడిన అవస్థనంతను తొలగించుటకు గట్టిప్రయత్నమును చేయుట యిప్పుడు మాపక్షమువారికి ముఖ్యకర్తవ్యముగా యేర్పడ్డది. ఇండియా బ్రిటను దేశములకు గౌరవప్రదమైన సమాధానమును కుదుర్చుటకున్ను వెంటనే యిండియా స్వతంత్రదేశమని ప్రకటించవలెనని దేశీయులందరున్ను అయికకంఠ్యముగా దొరతనమువారిని కోరేలాగు చేయుటకున్ను మాపక్షమువారిప్పుడు కడపటి ప్రయత్నమును చేస్తారు.

ఉపసంఘ నియామకం

ఈరెండు పనులను మిక్కిలి శ్రేష్ఠముగా కొనసాగించుటకొరకు ఒక ఉపసంఘ మేర్పడవలెను. డా॥ శ్యాంప్రసాదముఖర్జీ, డా॥ బి. ఎస్. మూంజే, ఎన్. సి. ఛటర్జీ, రాయిబహదరు మెహర్చందుఖన్నా, ఎ. దేశపాండే, సావర్కరు. రాజా మహేశ్వరదయాలు సేటుగార్లుదీనిలో సభ్యులు. ఈ జాతీయవాంఛితమును దేశీయులందరుకూడా ఆమోదించి బలపరచేలాగు చేయుటకు దేశమందంతటను గొప్పప్రచారం జరుగుటకు వీరేర్పాటు చేయవలెను. వీరైనయడల బ్రిటను దొరతనమువారి ప్రతినిధులతోను, ప్రధాన రాజకీయపక్షముల నాయకులతోను వీరు రాయబారములను జరుపవలెను. సెప్టెంబరు నెలాఖరులోగా యీసంఘమువారు తమ నివేదికను కార్యసంఘమునకు పంపవలెను.

నాగపూరులో కార్యసంఘ సభ సమావేశం

అక్టోబరునెల మొదటి తేదీని నాగపూరులో భారత హిందూమహాసభ కార్యసంఘసభ జరుగును. ఈ సమావేశంలో ఉపసంఘంవారి నివేదిక సూచనలపై చర్చ జరుగును.

మహాసభ సంఘ సమావేశము

అక్టోబరు 3, 4 తేదీలలో నాగపూరులో హిందూమహాసభసంఘ సమావేశం జరుగును. భవిష్యత్కార్యవిధానమును సూచించుకార్యసంఘమును మహాసభ సంఘమునకు గావించు సూచనలపై 3,4 వ తేదీలు యందు చర్చ జరుగును.

నిర్బంధముల నిరసన

దొరతనమువారిప్పుడు దేశమునందంతటను అనుసరిస్తున్న కఠినవిధానమును యీ సభవారు పూర్తిగా నిరసిస్తున్నారు రాజనీతిజ్ఞతను వెల్లడించుటలో దొరతనమువారు పూర్తిగా విఫలులైనందు కీసభవారు చాలా విచారిస్తున్నారు. ఇప్పుడు చెరసాలలోనున్న జాతీయనాయకులనందరిని వెంటనే వదలివేయవలెనని యీ సభవారు కోరుతున్నారు.

శ్రీ వి. డి. సవర్కరుగారు

న్యూఢిల్లీ, ఆగస్టు 31:— హిందూమహాసభాధ్యక్షుడు శ్రీ వి. డి. సవర్కరుగారు రేపువుదయం ఫ్రాంటియరు మెయిలులో ఢిల్లీనుండి బయలుదేరి వస్తారు (అ. ప్రె.)

మదరాసు రాజకీయ ఖైదీలు

30 మంది నాయకులు నాగపూరు పంపబడుట

మదరాసు, సెప్టెంబరు 1:— రాజకీయఖైదీలు 30 మంది నిన్నరాత్రి వేలూరునుండి యీ పూరికు తీసుకవచ్చిరి. రేపుఉదయం గ్రాండ్‌ట్రంకు ఎక్స్‌ప్రెసులో వీరిని నాగపురం తీసుకపోబడుదురు. ప్రస్తుతం సెంట్రల్ సెంట్రియల్‌లో నుంచబడిరి. రాత్రి వారిని 2వతరగతిపెట్టెలో నెంచి పోలీసు కౌపలాయుంచిరి. వారిలో యీదినవచ్చినవారు గలరు:—టి. ప్రకాశంపంతులు, వి.వి. గిరి, యం. బాపిరెడ్డి, ఏ. కాళేశ్వరరావు, తెన్నేటి విశ్వనాథం, యం. భక్తవత్సలం, యం. అనంతశయనంఅయ్యంగారు, యస్. సత్యమూర్తి, ముస్తురంగముదల్యారు, కె. కామరాజనాడారు, అన్నామలైపిళ్లై, కె. ఆర్. కరంతు, కల్లూరు సుబ్బారావు, సంజీవరెడ్డిగార్లు గలరు.

పట్నం విద్యార్థులు

క్రిస్టియన్ కాలేజికి మూడువారాలు నెలవిచ్చారు

చెన్నపురి, సెప్టెంబరు 1:— మద్రాసు క్రిస్టియన్ కాలేజికి గత శనివారం ఆంధ్రపత్రికలో ప్రచురించినట్లుగ నిన్నటినుంచీ మూడువారాలు మైక్లమస్ సెలవులిచ్చినట్లు ప్రిన్సిపాల్ నోటీసుబోర్డులో ప్రకటించారు.

పరీక్షలు సెలవులు అయిపోయాక కాలేజి తెరవటంతోనే జరుగుతాయని గూడా తెలియజేశారు.

విద్యార్థుల వైఖరి

పచ్చయప్ప, లయోలా, ప్రెసిడెన్సీ కాలేజీల విద్యార్థులు ఇవాళ గూడా బడికి పోలేదు.

నిన్నటివలెనే ఎస్. ఐ. ఆర్. ఎలక్ట్రిక్ ట్రెయిన్లలో విద్యార్థులు టికెట్లు లేకుండా జయ జయధ్వానాలతో తిరుగుతున్నారు.

పచ్చయప్పకాలేజి ప్రాంతంలో లెవల్ క్రాసింగ్ దగ్గర పోలీసు కాపలా ఉంది.

లయోలాకాలేజికి మామూలుగా 11 వ తేదీనుంచి సెలవులు అని నిర్ణయించబడి ఉంది. ఆ అధికారులు గూడా అంతకు ముందే కాలేజి మూసెయ్యాలనుకుంటున్నారని తెలుస్తోంది.

గడియారాలు గంటముందు తిప్పారు

చెన్నపురి, సెప్టెంబర్ 1:— మద్రాసులో ఇవాళ దేశం మూవత్తూ జరిపినట్లుగనే మిలిటరీవారి అనుకూలానికి గాను గడియారాలు గంటముందుకుతిప్పారు గవర్నమెంటు ఆఫీసులు, కోర్టులు, కార్పొరేషను మొదలైన కార్యాలయములు ఇదే విధంగా ఇవాళ పనివేళలు మార్చుకున్నాయ్. వైశ్యరాకపోకలు యథాతథంగానే ఉన్నాయ్. పత్రికాకార్యాలయములు గూడా వీటికన్నిటికి అనుగుణంగ తమ పనివేళలనుగూడా మార్చుకున్నాయ్.

ఈపద్ధతిప్రకారం గ్రీనిచ్‌టైము 6½ గంటలు ముందు ఉంటుంది. ప్రభుత్వకార్యాలయాల పనివేళలు 11 మొదలు 5 వరకూ వాణిజ్యకార్యాలయ వేళలు 10 మొదలు 5 వరకు ఉంటయ్.

చైనా యుద్ధము

(4-వ పేజీ తరువాయి)

చికియాంగ్-కియాంగ్సీ రాష్ట్రములలో 1,20,000 జపానీసేన పోరాడినది. 13 సెంటేనయు సూ॥ 1 సెంబరు సేనయున్నూ పోరాడినవి ఒకొక్క పైన్యంలో 3 డివిజనుల చొప్పున కలవు. (డివిజను అనగా సుమారు 20 వేల పైనికులు) 13 సెం॥ రు సేన చికియాంగ్ రాష్ట్రంలో కోస్తానుండి లోపలికు సాగివచ్చెను. 11 సెం॥ సేన కియాంగ్సీ ముఖ్యపట్టణమైన నాంచంగ నుండి తూర్పుగా సాగి వచ్చెను.

ఫ్రెంచి ఇండోచైనాపై విమానదాడి

అమెరికను విమానాలు ఫ్రెంచి యిండోచైనా ఉత్తరభాగమునిమీదకు దాడిచేసెనని అచట జపానువారు సోలంపద్ద కొన్ని యంత్ర ప్రతిష్ఠాపనము ఏర్పాటు చేసికొనియున్నారు. వానిపై బాంబులువేయబడెను. అమెరికను విమానాలన్నియు భద్రంగా తిరిగి వచ్చెను.

బర్మాలోనుండి చైనాకపోవు రోడ్డు బర్మాలో లాషియోవరకు పోవును. లాషియోమీద అమెరికను విమానాలు శనివారం నాడు బాంబులు వేసెను. 32 బాంబు విమానాలు ఆశ్రయంమీద వేయబడెను. పెద్ద మంటలుపుట్టెను.

జగదీశ ప్రసాదు ప్రత్యుత్తరం

(1-వ పేజీ తరువాయి)

డోమినియనుగాని, కొన్ని డోమినియనులుగాని విడిపోవు సందర్భములో తూర్పు పశ్చిమ పరిమార్దులయందలి డోమినియనుల మైనారిటీలకింద నుండుటో, హిందూ డోమినియనుల రక్షించుకొనుట వాంఛనీయమనా? ఈ స్కీములో సంస్థానముల స్థితి యేమి? దీనిని స్పష్టముగా, వివరముగా తెలుపుచో స్కీములోని మంచి చెడ్డలు గ్రహించుటకు ప్రజలకవకాశముండును.

తాను ఉద్యోగములో ప్రవేశించినదిలగాయరు రాజప్రతినిధి తన సలహా నొక్కసారియైనను నిరాకరించియుండలేదని సర్ ఫిరోజ్ గారు చెప్పిరి. ఇది ఆయన మిత్రులకు సంతోషమును కలిగించును. కాని ప్రజలను మాత్రము భయముకలుగుచున్నది. ప్రస్తుత స్థితిగతుల విషయమై ఉద్రేకముతో పాక్షికముగా, అసమగ్రముగా ఆయన చెప్పినమాటలకును, బ్రిటిషు ఇండియా రాజ్యాంగము విషయమై ఆయన వివరించిన అస్పష్టమైన స్కీమునకును రాజప్రతినిధి యిదివరకుమీదిరిగానే విలువ యెసంగుచో ప్రజలకు ఆదుర్దా, నిరాశ తప్పక కలుగును.

(అ. ప్రె.)

ధ్వనప్రాసలేహ్యం
క్షయ, దుర్బలత్వము, దగ్గు, కఫము మొదలైనవాటిని ఖండించి రక్తవృద్ధినిచ్చును. తు॥ 20॥రు 1/4 పోస్టేజి ప్రత్యేకము. పి. వి. ఏ. అండు కో, ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసి
హెడ్డాఫీసు: ఏలూరు.
శాస్త్రోక్తమైన, గుణవంతములయిన సమస్త ఆయుర్వేద ఔషధములు యుద్ధపూర్వపు ధరలకు విక్రయించబడును.
కేటలాగు ఉచితము.

పాత్రుడుగారి బాలసంజీవిని
లివర్, స్ప్లీన్ జబ్బులను నివారించును.
డాక్టరు పిల్లాపాపయ్యపాత్రుడు & బ్రదర్,
నెం. 7, సారంగపాణి కోయిల్ యీస్టుస్ట్రీటు, కుంభకోణము. | తిరువినాపల్లి బ్రాంచి: 18, అండార్ పిడి, తెప్పకుళం.

స్త్రీల ఆరోగ్య సౌఖ్యములకు

అబలా-బంధబ్ జోగ
గర్భాశయము సరిగా పనిచేయునప్పుడే స్త్రీలు ఆరోగ్య సౌఖ్యము లనుభవింతురు. ఋతు సమయములోను, వంధ్యాత్వమునను, ల్యుకోరియ, ముట్టుకుట్టు సరిగా స్రావము కాకుండుట, గుండెదడ, వాంతి, తలనొప్పి, మొదలగు సమస్త గర్భాశయవ్యాధులకు అబలా-బంధబ్ జోగ అమోఘమైన ఆయుర్వేద చికిత్స. అది శీఘ్రముగా ముఖవికాసము, జీవశక్తి నొడగూర్చును.

అధ్యక్షు-డాక్టర్ జోగేశ్ చంద్రఘోష్, ఎం. ఏ. ఆయుర్వేదశాస్త్రి, ఎఫ్. సి. ఎస్. (లండన్) ఎం. సి. ఎస్. (అమెరికా), లోగడ భగల్పూర్ కాలేజీలో కెమిస్ట్రీ ప్రొఫెసరు.

అన్ని కేసులకు ఉచితముగా ఔషధము నిర్ణయింపబడును. కోరినవారికి కేటలాగుపంపబడును.

సాధనఔషధాలయ-ఢక్కా.
పరిశుద్ధమైన అసలు ఆయుర్వేదౌషధములను తయారుచేయువారు.
ఇండియాలోను విదేశములలోను అంతట బ్రాంచీలు యేజన్సీలు కలవు.
17-ఏ, బ్రాడ్వే, మద్రాసు: లస్కార్ మహల్, మైసూరు.
ఆంధ్ర, దత్తమండలములు, మైసూరు డోమినియనులకు సోల్ యేజంట్లు:—
శ్రీనివాస మెడికల్ అండ్ ఫ్యాన్సీమార్టు, తేపల్లె, (గుంటూరుజిల్లా).
ప్రతిచోట యేజంట్లు కావలెను. మరతులకు వ్రాసికొనుడు.

దీపములు-ఆర్పించడము
అపాయములకు కారణము..



ఎవరెడి టార్చిలో మిమ్ముతలను కాపాడుకొనుడు.



బ్లాకౌట్లు రాత్రులలో ప్రమాదము కల్గును. తరుచు ప్రమాదములు, మరణములుకూడ సంభవించుచుండును. ప్రమాదములకు గురికాకుడు. ఎవ్వర్ రెడి బ్యాటరీలు ఎవ్వర్ రెడి బల్బు అమర్చబడిన ఒక ఎవ్వర్ రెడి ఫ్లాష్ లైటును దగ్గిరనుంచుకొనుడు. చీకటిలో అదే మీకు మంచి రక్షణ.

విమానదాడి రాత్రులందు మీ ఎవ్వర్ రెడి మీ కొక వరముగ పనిచేయును. అది మీ దాపునన్న రక్షణగృహమునకు వెంటనే పోవుటకు తోడ్పడును. "మానదాడి రాత్రియందు మీ ఫ్లాష్ లైటును మరుగుచేయుడు."

అవసరమునకు సిద్ధముగా నుండుడు. ఎప్పుడు అవసరముగా ఒక ఎవ్వర్ రెడి బ్యాటరీలైటును దగ్గిర నుంచుకొనుడు.

Buy DEFENCE SAVINGS CERTIFICATES
MAKE INDIA STRONG

EVEREADY
FLASHLIGHTS, BATTERIES & BULBS
అవిదీర్ఘకాలము పనిచిచ్చును

మనవి

సమస్త ఆయుర్వేద ఔషధము లకు ఖ్యాతి గాంచిన నిలయం.

శ్రీ వంజీనిని ఆయుర్వేద ఫార్మసి,

హెడ్ ఆఫీసు, భీమవరం పి॥నో॥ (గోష్టర్)

క్యాటలాగు ఉచితము.

వారమున కొకసారి శిరోజములను శుభ్రపరచుటకు నిబంధనలు

ఆర్యులారా, మీరు గ్రహించవలసిన అమూల్యమగువిషయము ఇదిగో!

1 ఒ॥సీసా టాంకో కొబ్బెరనూనె షాంపూను కొనుడు (స్వల్పవెల చేడీకొనుడు.)

2 వెంట్రుకలను మర్దన చేయుడు.



3 నరుసు సమృద్ధిగా లభించునకు షాంపూను ధారాళముగా పట్టించుడు శుభ్రమైన నీటితో కడుగుడు. వెంట్రుకలను ఆరనిండు.

4 బ్రష్‌తో తుడిచి. వెంట్రుకలను దువ్విన మీదట, దాని ఫలితమును చూచి ఆనందించుడు.

టామ్‌కో కొబ్బెరనూనె షాంపూ మీ వెంట్రుకలను మృదుపరచును, గట్టిపరచును. మెరుగు నిచ్చును. ఎల్లప్పుడు వాడుడు. అన్ని గొప్ప అంగళ్లలో దొరకును.

టామ్‌కో

కొబ్బెరనూనె షాంపూ

టామ్‌కో సేల్స్ డిపార్టుమెంటు,

మదరాసు & సికింద్రాబాదు.

A TATA PRODUCT

ది తాతా ఆయిల్ మిల్స్ కం॥ లి॥ తాతాపురం, బొంబాయివారిచే తయారుచేయబడినది.

ప్రోగ్రాము మార్పు

స్టార్ టాకీసులో - 31-8-42 నుండి

సౌనేరా శ్రీ సార్

మేవక, అజారి, రాంస్వామి, మహజర్ ఖాన్, గులాహమద్ మొదలైన సుప్రసిద్ధ తారాగణము పాల్గొన్న ఫీలిము.

డైరెక్షన్ : కేదకీబోస్. సంగీతము : కే. సి. డే.

ప్రతిరోజు 2 ఆటలు సా॥ 6-15 రాత్రి 9-30

తగ్గింపు రేట్లు.

స్త్రీలకు కుసుమవ్యాధి, ఋతుసంబంధమైన జబ్బులు, వంధ్యత్వము, గర్భస్రావము, గర్భాశయసంబంధమయిన వ్యాధులు

సుందరి సంజీవని

(ఏనుగ మార్కు)

వాడినచో అమోఘముగా కుదుర్చబడును.

వెల:—సీసా 1-కి రూ. 1, 3 సీసాలు రూ 2-10 లు.

మకరధ్వజ వటి

(బంగారు మిళితమైనది)

ఇంద్రియస్థానము, స్వప్నస్థలనము, పురుషత్వహీనత, నరముల బలహీనతకు శ్రేష్ఠమయినదిగా నిరూపింపబడినది.

వెల:—30 మాత్రల సీసా ఒకటికి రూ

UNJHA PHARMACY

ఉంఝూ ఫార్మసి

గాంధీరోడ్, అహమ్మదాబాదు, బొంబాయి 2, పూనా సిటీ. ఉంఝూ.

ఏజంట్లు:— వెంకటేశ అండ్ కో., ట్రంక్‌రోడ్, నెల్లూరు.

షరా:— అన్నిచోట్ల ఏజంట్లు కావలెను. కోరువారికి ధరల జాబితా ఉచితము.

గనోక్సెల్ అన్నిచోట్ల దొరకును

అన్నిసెగలను అద్భుతముగా తగ్గించును

ఈశ్వర ఫార్మసీ, పి.బి.127. మద్రాసు.

బీహారులో సామ్యపరిస్థితు లేర్పడుచున్నవి

—(౧)—

ఆల్మోరాలో పోలీసు కాల్పులు

వార్ధాలో మరికొన్ని అరెస్టులు

(ఆసోసియేటెడ్ ప్రెస్)

పాట్నా, ఆగస్టు 28:—

బీహారుప్రభుత్వం నిన్నరాత్రి యీక్రింది ప్రకటన గావించెను.

గంగానదికి ఉత్తరముగా కొన్నిప్రాంతాలలోతప్ప రాష్ట్రమంతటను తేతిమస్థలము లందు శాంతపరిస్థితులున్నవి. ఆర్రాసపరామ్ పోలీసులోను, డెర్రీ, రోహతాస్ శాఖలోను కలహము నిమ్మస్తున్నవి. పూర్ణియాలో నొక స్టేషను లూటీచేయు నుద్దేశించిన యత్నము స్థానికప్రజల ప్రతిఘటనవల్ల జరుగకపోయెను.

సాంతాల్ పరగణాలో పలుచోట్ల సైనికులు విధ్వంసకులమీద తుపాకులు ప్రేల్చవలసివచ్చెను. ఆ కాల్పులలో ఒకడు మరణించెను. 4 గురు గాయపడిరి.

రాయలు సైమానికదళమునకు చెందిన యిద్దరు కెరటియను ఆఫీసర్లను హత్య గావించినసందర్భమున ఆగస్టు 26 తేదీని 14 మంది అరెస్టుచేయబడిరి. ఈహత్య విషయమై బోగట్టా తెలిపేవారికి 5000 రూపాయల వరకు బహుమతులు యివ్వబడునట్లు ప్రకటింపబడెను.

ముజఫర్పూరుజిల్లాలో మెహిసీయందు అరెస్టుచేయబడిన 18 మందిలో వారినాయకుడు తప్పించుకొని పారిపోయేందుకు యత్నించెను. అపుడు పోలీసు అధికారి రివాల్వరును మూడుమారులు పేల్చి ఆవ్యక్తిని గాయపరచి పారిపోకుండా ఆపగల్గెను.

పాట్నాలో ఆగస్టు 26 వ తేదీ రాత్రి 11 గంటలకు కొందరు జాలరివాండ్రు పైనికులు ఆగమన్నా నూ నిలువనందున పైనికులు వారిలో నొకనిని తుపాకితోకాల్చి చంపిరి.

కొన్నిడివిజనులలో క్రమస్థితి ఏర్పడుచున్నది

పాట్నా, ఆగస్టు 29:—

నిన్న సాయంత్రము యీ క్రింది పత్రికా ప్రకటన జారీచేయబడెను.

పాలమౌలో కొద్దిఅల్లరులు తప్పితే హోటా నాగపూరు డివిజనులో తతిమచోట్ల పరిస్థితులు శాంతంగానున్నవి. పాట్నా త్రిహాడ్ డివిజనులలోందరగా క్రమస్థితికి వస్తున్నది. పాట్నా జిల్లాలో మూడుప్రాంతాలందు పోలీసులు ప్రతి యిల్లూ సోదాచేసి లూటీ జగిన వస్తువులను పట్టుకొనుచున్నారు. భాగల్పూరు డివిజనులో దక్షిణమాంఘీరు, దక్షిణ భాగల్పూరు ప్రాంతాలు నెమ్మదిగానున్నవి. పూర్ణియాలో కొందరు గూండాలు ఒక పోలీసు స్టేషను పట్టడించ యత్నించిరి. పోలీసులు రాగానే చెదరిపోయిరి. ఉత్తర మాంఘీరు, ఉత్తర భాగల్పూరులలో పరిస్థితి కొంత శాంతంగా నున్నప్పటికిని వరదనీటి వల్ల రాకపోకలు జరుగుట కష్టమగుచుండుటచేత ప్రార్థిగా మధ్యప్రకార పరిస్థితులు కలుగజేసే పని కొంత ఆలస్యమగుచున్నది. సాంతాల్ పరగణాలకు పైనికులు వచ్చియున్నారు. ఇక్కడకూడా పరిస్థితి స్వాధీనంలో వచ్చియున్నది.

అమరావతిలో 144 సెక్షను ఉత్తరవు

అమరావతి, ఆగస్టు 29:—

ఇటీవల అంతమైన కర్ఫ్యూ ఉత్తరవును అధికారులు తిరిగి అమలుపరచలేదు. 144 సెక్షను ఉత్తరవు మాత్రం మరి 15 రోజులవరకు పొడిగింపబడెను. ఇచ్చట పరిస్థితి శాంతంగా నున్నది.

సంయుక్తరాష్ట్రం:

అల్మోరాలో కాల్పులు

లక్నో, ఆగస్టు 31:—

జిల్లాలలో పరిస్థితులు క్రమానికి వస్తున్నట్లు వార్తలు తెలుపుచున్నపనియందుండ గీండ్ర చర్యలపట్ల ప్రజలకు విశ్వాసంలేనట్లు విదితమగుచున్నదనియు, సం॥ రాష్ట్రప్రభుత్వ ప్రకటన తెలుపుచున్నది.

బులాంద్షార్ జిల్లాలో నొక ప్రభుత్వ కచ్చేరీ తగులబెట్టబడెను. అందుకుగాను ఆ గ్రామస్థులమీద సామూహికజరిమానా విధింపబడెను.

ఇటీవల యెట్టి అల్లరులు జరుగలేదు.

అల్మోరాలో ఆవేశపూరితులైన నొక జనసమూహమును చెదరగొట్టుటకు తుపాకులు ప్రేల్చవలసివచ్చెను అపుడు ఒకడు చనిపోయెను. ఇద్దరు గాయపడిరి. మీర్జాపూరుజిల్లాలో నొక అల్లరిగుంపును తుపాకులు ప్రేల్చి చెదరగొట్టవలసివచ్చెను. అందు కొక్క గ్రామస్థులమీద సామూహికజరిమానా విధింపబడెను.

ఏమ్ఘర్ జిల్లాలో పోలీసు కాల్పులవల్ల 3 మరణించుటయు, 10 మంది గాయపడుటయు సంభవించెను.

ఇటీవల బస్తీజిల్లాలో అరెస్టుచేయబడిన వారిలో అనేకులు రెండేండ్లపర్యంతం తాము రాజకీయచర్యలందు పాల్గొనడం లేదనా వాగ్దానము చేస్తూ క్షమాపణకోరినందున వదిలివేయబడిరి.

మీరట్ నగరంలో సౌమ్యస్థితి

మీరట్, ఆగస్టు 31:—

ఈక్రింది పత్రికాప్రకటనజారీచేయబడెను.

పెనుక పత్రికాప్రకటన గావించిన తరువాతనుండి మీరట్ జిల్లాలో పరిస్థితులు అభివృద్ధిగాంచి చాలావరకు క్రమానికివచ్చినది. అన్ని మునిసిపలు పట్టణాలు నెమ్మదిగా నున్నవి. మీరట్ నగరము సహజస్థితికివచ్చియున్నది. హరతాళములు జరుగలేదు విద్యాసంస్థలకు హాజరగు విద్యార్థులసంఖ్య హెచ్చుచున్నది. రైల్వేకు యిటీవల ఎట్టినష్టం కలుగలేదు.

ఘాజియాబాదు మునసబుకోర్టుకు నిప్పుపెట్టేయత్నం ఆగస్టు 28 తేదీ సాయంత్రం జరిగెను. కాని వెంటనే కనుగొని నష్టము కలుగకముందే మంటలు ఆర్పబడెను. 6 గ్రామాలమీద సామూహికజరిమానా విధించే ఆలోచన యున్నది. మీరట్ నగరమున పరిస్థితి బాగుపడినందున పైనికులు ఉపసంహరింపబడిరి. తిరిగి ఎట్టిసంఘటనలు జరుగకుండిన ఎడల కర్ఫ్యూఉత్తరువుకూడా సెప్టెంబరు 1వ తేదీనుండి రద్దుచేయబడును.

ఆగస్టు 30 వ తేదీ నాటికి జెయిళ్లలో 404మంది నిర్బంధితులుగానున్నారు.

మేల్వాబరులో పోలీసు కాల్పులు

గోరఖ్పూరు, ఆగస్టు 31:—

మేల్వాబరు గ్రామంలో సుమారు 200 మంది జనులు ఆ గ్రామాధికారులపై దౌర్జన్యానికి గడంగినపుడు పోలీసులు తుపాకులు ప్రేల్చవలసి వచ్చెననియు, తన్మూలముగా ఒకడు చనిపోయి కొందరు గాయపడిరనియు గోరఖ్పూరు జిల్లా మేజిస్ట్రేటు ప్రకటించెను.

బెంగాలు:

జెయిలులోగూడా ఖైదీల తిరుగుబాటు

ఢాక్కా, ఆగస్టు 31:—

ఢాక్కా సెంట్రల్ జెయిలులోనుండే గూండా ఖైదీలు యీవారం ఉదయం జెయిలు సూపర్నెంటు యింకా తదితర వార్డరుల మీద తిరుగబడి, ఖైదీండే చోటనుండి జెయిలు సూపర్నెంటును వార్డరులను తరుమగొట్టినట్లు సమాచారం తెలిసినది తరువాత జెయిలు అధికారులు మరికొందరి సహాయముతో వచ్చి అల్లరిని అణచగల్గిరి. ఈ అల్లరిలో యితర ఖైదీలు జోక్యంకలుగజేసుకోలేదు.

బొంబాయి:

బొంబాయి రాష్ట్రంలో సౌమ్యస్థితి

బొంబాయి, ఆగస్టు 31:—

నేడు బొంబాయి రాష్ట్రమంతటను పరిస్థితులు నెమ్మదిగానున్నవి.

కర్ఫ్యూ ఉత్తరువు రద్దు

బొంబాయి, ఆగస్టు 31:—

సెప్టెం 1 వ అర్ధరాత్రితో అంతమయ్యే కర్ఫ్యూ ఉత్తరువు తిరిగి అమలులో రారు.

బొంబాయి గవర్నమెంటు లా కాలేజి విద్యార్థులు ముగ్గురిని కొన్ని మారులు మందలించిన మీదట సస్పెండు చేయుటజరిగెను.

శ్రీ ఎస్. వి. సోహోని, శ్రీ బి. హెచ్. మంత్రీకరుగారును దేశరక్షణ నిబంధనల క్రింద యీవారం ఉదయం పోలీసులు అరెస్టు చేసిరి.

శ్రీ ఎం. రామదాసుగారికి పూనాలోగెంపు జరిపినందుకు 6 నెలల కఠినశిక్ష, రూ 150 జరిమానా విధింపబడెను. (అ. ప్రె.)

శంకరరావుదేవు మేనకోడలికి శిక్ష

పూనా, ఆగస్టు 31:—

కాంగ్రెసు కార్యవర్గసభ్యుడు శ్రీ శంకరరావు దేవుగారి మేనకోడలు మిస్ ఇందుమతిదేవు అను నామెకు ఆక్షేపణీయమైన కరపత్రాలు పంచిన నేరమునకై 6 నెలల కఠినశిక్ష విధింపబడెను.

వర్ధాలో అరెస్టులు

వర్ధాగంజ్, ఆగస్టు 31:—

వర్ధాకు 5 మైళ్లదూరమున గల మల్వాడి ఆశ్రమము పౌనారు ఆశ్రమము లందు నిన్న సాయంత్రం 11 మంది కాంగ్రెసువారులు అరెస్టుచేయబడిరి. సేవాగ్రాం ఆశ్రమవాసులైన స్త్రీలు వర్ధాపట్టణమున నొక ఊరేగింపు జరిపిరి.

144 సెక్షను ఉత్తరువు అతిక్రమించి యీ దినం ఉదయం ఊరేగింపు జరిపినందుకు మహిళాశ్రమ విద్యార్థినులు 5 గురు అరెస్టుచేయబడిరి.

అలహాబాదులో 35 మంది అరెస్టుచేయబడుట

అలహాబాదు, ఆగస్టు 31:—

ఒక యింటి డాబామీద జిల్లాకాంగ్రెసు కమిటీవారితో ప్రకటనల అట్టలను ప్రదర్శించి ఆ డాబానుండి ఒక వ్యక్తి నిన్న రాత్రి ఉపన్యసింపసాగెను. రోడ్డులో ఊరేగింపుకూడా జరిగెను. పోలీసులు వెంటనే వచ్చి జనులను చెదరగొట్టిరి. 35 మంది అరెస్టుచేయబడిరి.

విద్యార్థుల అరెస్టులు

లక్నో, ఆగస్టు 31:—

లక్నో క్రైస్తవకళాశాల విద్యార్థులు 6 గురు అరెస్టుచేయబడిరి. ఆ కాలేజి విద్యార్థులు యీ దినం సమ్మెకట్టిరి నగరమున యీవారం పాలుగుయిండ్లు సోదాచేయబడెను. ఆక్షేపణీయమైన వాఙ్మయమును పోలీసులు తీసుకొనిపోయిరి.

ఒరిస్సాలో అరెస్టులు

కటకం, ఆగస్టు 30:—

శ్రీ గుణనిధి మహంతి, శ్రీ బి. కనుంగో, శ్రీ జదుమని సింగుగార్లతో సహా బారీప్రాంతంలో సుమారు 60 కాంగ్రెసువారులు అరెస్టుచేయబడిరి. వారిని కటకమునకు తెచ్చియున్నారు.

ఇద్దరు స్త్రీలకు శిక్షలు

కరాచి, ఆగస్టు 31:—

నగర మేజిస్ట్రేటుకోర్టులో కాంగ్రెసు కరపత్రాలు పంచినందుకు అరెస్టుచేయబడిన యిద్దరు స్త్రీలకు చెరీ రూ 30 జరిమానా ప్రత్యామ్నాయంగా 3 నెలల విడిఖైదూ శిక్షవిధింపబడెను జరిమానా కట్టుటకు వారు నిరాకరించినందువల్ల జెయిలుకు పంపబడిరి.

పూనాలో 17 మందికి శిక్షలు

పూనా, ఆగస్టు 31:—

ఇటీవల అల్లరులపుడు అరెస్టుచేయబడిన 17 మందికి 3 నెలలనుండి 12 నెలలవరకు కఠినశిక్షలు రూ 50 నుండి 500 వరకు జరిమానాలు పలువిధములుగా విధింపబడెను.

బెంగ్లూరులో సభలపై ఆంక్ష

బెంగ్లూరు, ఆగస్టు 31:—

సభలు ఊరేగింపులు రేపటినుండి మరొక మాసంవరకు సివిలు మిలిటరీ స్టేషనులో నిషేధిస్తూ బెంగ్లూరు కంటోన్మెంటు జిల్లా మేజిస్ట్రేటు ఉత్తరువు జారీచేయియున్నాడు.

ఢాక్కాలో హరతాళం

ఢాక్కా, ఆగస్టు 31:—

ఈవారం ఢాక్కాలో సగంహరతాళము జరిగెను ఈవారం తెరువబడ్డ అనేక విద్యాసంస్థలు మళ్ళీ 3రోజులవరకు మూయబడెను. టెలిఫోను స్విచ్చి నిన్నరాత్రి ఆర్మనిటోలాలో కాల్చివేయబడెను. నారాయణగంజ్‌లో శనివారంజరిగినలూటీకై 35మంది అరెస్టుచేయబడిరి.

సర్. సికందరుహాయత్ ఖాన్‌గారు

కరాచి, ఆగస్టు 31:—

మధ్యప్రాచ్యంనుండి పంజాబు ప్రధాని సర్. సికందరుహాయత్ ఖాన్ గారు యీ సాయంత్రం విమానంలో కరాచీకివచ్చిరి. రేపు ఉదయం వారు లాహోరు వెళ్లారు. (అ. ప్రె.)

చైనీయుల విజయ పరంపరలు

చికియాంగు - కియాంగ్సీ రైలుమార్గ పట్టణవంతం స్వాధీనము

ఫ్రెంచి ఇండోచైనాపై అమెరికను విమానదాడి

చంకింగు, ఆగస్టు 31:—

గత 6 వారములలో చైనా కియాంగ్సీ పరగణాలోను, చికియాంగు పరగణాలోను చైనాసేనలు 20 పట్టణములను తిరిగి పట్టుకొనెను.

ఇంకను చైనాసేనలు ముందుకు సాగిపోవుచునే యున్నవి. చైనాసేనలకు ఉపిరి సలుపనిచ్చుటలేదు. పాంగైనుండి సింగపూరువరకుగల రైలుమార్గం అవిచ్ఛిన్నంగా తమ వశమందే యుండవలెనని జపానువారు తీవ్రముగా పాంగైతో సింగపూరును కలుపుటకు మధ్యనున్న చికియాంగుకియాంగ్సీ రాష్ట్రములలోని రైలుమార్గమును ఆక్రమించవలెనని ప్రయత్నించిరి కాని, ఆప్రయత్నము విఫలమైనది.

లంగ్యూ పట్టుకోబడెను

చికియాంగు రాష్ట్రములోని విమానాశ్రయములలోనే అమెరికను విమానములు ఇదివరలో మకాము ఏర్పరచుకొని, అచటినుండి సవిూపంలో ఉన్న జపానుమీదకు ఎగిరివచ్చి జపానుకు ముఖ్యపట్టణమైన టోకియోనగరంమీద బాంబులు వేయగలిగెను. అందువల్ల చికియాంగు రాష్ట్రములోని విమానాశ్రయస్థావరమును జపానువారు ఆక్రమించుకొని తమవశమం దుంచుకోవలెనని ఆ ప్రకారంగానే ఆక్రమించుకొనిరి కాని ఈ స్థావరముల నన్నింటిని చైనాసేనలు తిరిగి వశపరచుకొన్నవి.

చికియాంగు రాష్ట్రమునుండి కియాంగ్సీ రాష్ట్రములోనికి పోయెడి రైలుమార్గం మీద నున్న లంగ్యూ అను పట్టణమును పట్టుకొనిరి. చున్సీను తూర్పుగా 18 మైళ్ల దూరములో నున్నది. చున్సీనును చైనావారు గతవారం తిరిగి ఆక్రమించిరి. అది విమానాశ్రయం లంగ్యూవద్ద నిన్న తీవ్రపోరాటం జరిగిన పిమ్మట అది చైనావారి వశమైనది.

లింగుఫాంచెను పట్టుకోబడెను

చుషేనుకు నైరృతిగా పోయిన చైనాసేనలు లింగుఫాంచెను అను పట్టణమును కూడా పట్టుకొనెను.

లాంకీ పట్టుకోబడెను

కిన్వా అను ముఖ్యపట్టణము జపానువారి వశమందున్నది. ఆ పట్టణమునకు 12 మైళ్లలో వాయవ్యంగా ఉన్న లాంకీ అను పట్టణం పద్ధరహదారీ రస్తాయున్నూ, రైలుమార్గమున్నూ కలియుచున్నది. ఈ లాంకీ అను పట్టణము చికియాంగు రాష్ట్రంలో మధ్యగావున్నది. లాంకీని చైనావారు తిరిగి పట్టుకొనిరి.

సుంగ్యాంగునుకూడ పట్టుకొనిరి

చికియాంగు రాష్ట్ర దక్షిణభాగంలో లీఘాయి అను పట్టణమును నిన్న చైనావారు తిరిగి పట్టుకొనిరి ఈపట్టణమునకు 25 మైళ్లు పడమరగా నున్న సుంగ్యాంగు అను పట్టణమును నేడు చైనావారు పట్టుకొనిరి. సుంగ్యాంగులోనున్న జపానుసేనలు ఉత్తరముగా పారిపోవుచున్నవి. సుంగ్యాంగును పట్టుకొనుటవల్ల చికియాంగు రాష్ట్ర దక్షిణ భాగమంతయు చైనావారికి తిరిగి వశమైనట్లే.

లీన్ టెన్ వద్ద తీవ్రయుద్ధం

కియాంగ్సీ రాష్ట్రమునకు ఇదివరలో ముఖ్యపట్టణముగానుండి నాంచంగునకు దక్షిణమున 8 మైళ్లదూరములోనున్న లీన్ టెన్ వద్ద తీవ్రపోరాటము జరుగుచున్నది.

చైనాసేనలు ఫూ నదీతీరము వెంట ఉత్తరముగా నాంచంగువైపుకు పోవుచున్నవి.

నూ అన్వింగుకు ఉత్తరంగా జపానుసేనలు పారిపోవుట

సుంగ్యాంగును చైనాసేనలు తిరిగి బట్టుకొన్నతర్వాత అచటి జపానుసేనలు ఉత్తరంగా నూఅన్వింగు వైపుకు పారిపోవుచున్నవి.

చికియాంగు రాష్ట్రములలోని తూర్పు భాగంలో చైనా సేనలు చాలా ముందుకు జయించుకొని వచ్చుచున్నవి.

హునేరాష్ట్రంలో

హునేరాష్ట్రాల మధ్యభాగంలో హాన్ నదీ తీరమువెంట హాంకోకు పశ్చిమంగా పానీకి పశ్చిమంగా, కొన్ని చిల్లరపోరాటములు జరుగుచున్నవి.

చికియాంగు-కియాంగ్సీరాష్ట్రములలో 120,000 జపాను సేన

చంకింగు, సెప్టెంబరు 1:—

చైనా సైనిక శాఖాధికారు లిట్లు ప్రకటించిరి:—

(3-వ పేజి చూడుడు)

విశాఖపట్నం కో-ఆపరేటివు బ్యాంకు లిమిటెడ్, విశాఖపట్నం.

నోటీసు

ఈబ్యాంకులో తీసుకున్న అప్పువాయిదాలు కట్టింపకుండా ప్రస్తుతము యెక్కడ వున్నదీ తెలియజేయకుండా, విశాఖపట్నం ఖాళీజేసి వెళ్లిపోయిన బాకీదార్లు, వారి అప్పులతాలూకు బాకీవాయిదాలు తే 20-9-42 దీ నాటికి చెల్లించనియెడల అట్టిబాకీలు వసూలుటకు చట్టప్రకారము వారిపైని కో-ఆపరేటివు డిపార్టుమెంటుద్వారా చర్య నడిపించడమవును అని యిందుమూలముగా తెలియజేయుచుండుట మరియు యాప్పార్టీ చర్య తప్పకొనవలెనన్న మెంబర్లు వారి అడ్రసులు తక్షణం తెలియజేయవలెను.

విశాఖపట్నం, 29-8-42. (Sd) C. SANJEEVA ROW, Chairman (Delegate).

THE BOMBAY MUTUAL LIFE ASSURANCE SOCIETY Ltd

బాంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

(స్థాపితము 1871.)

భారతదేశమున అనాదిగానున్న గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు.

గత 70 సం॥నుండి భారతదేశమునకు సేవచేయుచున్నది

హెడ్ ఆఫీసు:

బాంబే మ్యూచుయల్ బిల్డింగు, ఫోర్టు, బొంబాయి.

సరనమైన షరతులకు ఏజంట్లు కావలెను.

ఈదిగువ అడ్రసుకు దరఖాస్తులను పంపుడు:

యస్. ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు,

మదరాసు రాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములకు చీఫ్ ఏజంట్లు:

సేలం

పోట్లకు, నొప్పులకు

ఇంతకంటె మంచిమందు లేదు

లిటిల్సు

ఓరియంటల్ బాం

వాడినంతనే బాధ తగ్గును.

యం. బి. (మిలిటరీ ఆఫీసరు) చెప్పెను:-



ఈనోస్

ఫ్రూట్ సాల్టును

ప్రతి ప్రాతఃకాలము మొట్టమొదట సేవించుడు.

డాక్టర్లు ఈనోస్‌ను సిఫారసుచేయుదురు.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street Madras.